WWW.KALAMNIGHA.COM

# కలం నిఘా

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ సోమవారం 9 డిసెంబర్ 2024

సంపుటి: 14, సంచిక: 250, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## తొక్కిసలాట ఘటన.. కోలుకుంటున్న బాలుడు

ముగ్గురుని అరెస్టు చేసిన టాస్క్ ఫోర్స్

2



## ఏపీలో ఈ నెల 12న... మెగా జాబ్ మేళా




2

# ట్యాంక్ బండ్‌పై ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు

- తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాట్లను పరిశీలించిన రేవంత్ రెడ్డి
- పెద్ద ఎత్తున ఎయిర్ షోను ప్రారంభించిన సీఎం
- ఐమ్యాక్స్ గ్రౌండ్స్‌లో గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ మ్యూజికల్ కాన్సర్ట్



హైదరాబాద్ డిసెంబర్ 8 (నిఘా న్యూస్) ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద నిర్వహించిన ఎయిర్ షో ఆకట్టుకుంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఎయిర్ షోను ప్రారంభించారు. సీఎంతోపాటు అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఎయిర్ షోను వీక్షించారు. 15 సర్య కిరణ్ విమానాలతో చేసిన విన్యాసాలు సందర్శకులకను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఎయిర్ షోను తిలకించేందుకు భారీ ఎత్తున నగరవాసులు ట్యాంక్‌బండ్ వద్దకు ..మిగతా 2లో



## ఆలిని మారుస్తారు కానీ... ఎవరైనా

# తల్లిని మారుస్తారా

**కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ఏం పీకిందని, ఓ డిబేట్‌లో పదేపదే అన్న కేటీఆర్**

కాంగ్రెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు రెండూ పోటాపోటీగా విగ్రహాలను ఆవిష్కరించనున్నాయి. సోనియాగాంధీ పుట్టినరోజు, ఏడాది ప్రజాపాలన ముగింపు సంబురాలను ఘనంగా నిర్వహించేలా సర్కారు ఏర్పాట్లు చేస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి సచివాలయంలో కొత్త విగ్రహాన్ని ఆవిష్కరించనుండగా, మేడ్చల్ జిల్లా పాత కార్యాలయంలో తెలంగాణ తల్లి పాత విగ్రహాన్ని కేటీఆర్ పునరావిష్కరించ నున్నారు.



2

- తెలంగాణ తల్లి విగ్రహం మార్చడం దారుణం
- కాంగ్రెస్ ప్రభుత్వానిది మూర్ఖపు చర్య
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేతో కేసీఆర్ సమావేశం
- విగ్రహాలు మార్చడం ప్రభుత్వాలు చేసే పనేనా అని విమర్శలు
- ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలకు తప్పనిసరిగా హాజరు కావాలి
- ఎర్రబెల్లిలోని ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ దిశా నిర్దేశం




## మొబైల్‌లోనే మీ సేవ యాప్

**టీ ఫైబర్ సేవలను ప్రారంభించిన మంత్రి దుద్దిళ్ళ**

హైదరాబాద్ డిసెంబర్ 8 (నిఘా న్యూస్) తక్కువ ధరకే ఇంటర్నెట్ సదుపాయం కల్పించే టీ ఫైబర్ సేవలను ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదివారం ప్రారంభించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రజా విజయోత్సవాల్లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. టీ ఫైబర్ ద్వారా మొబైల్, కంప్యూటర్, టీవీ వినియోగించవచ్చని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ సేవలను పరిశీలించి మరింత సౌకర్యవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. టీ ఫైబర్ ద్వారా సంగారెడ్డి జిల్లా శ్రీరాంపూర్ వాసులతో ఆయన మాట్లాడారు. మీ సేవ మొబైల్ యాప్‌ను కూడా మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఇందులో కొత్త సేవలను అందుబాటులోకి తెచ్చారు. రైతులకు రుణమాఫీ, బోనస్ కోసం మొబైల్ అప్లికేషన్ ప్రారంభించినట్లు తెలిపారు మంత్రి శ్రీధర్ బాబు. బ్యాంక్ రైతు రుణాలను రెండు రోజుల్లోనే పొందేలా యాప్ తీసుకువచ్చామన్నారు. మొబైల్‌లోనే మీ సేవ సర్వీసులు పొందేలా ..మిగతా 2లో



## ధరణిలో మార్పులపై సమీక్ష

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

హైదరాబాద్ డిసెంబర్ 8 (నిఘా న్యూస్) కమిటీ నివేదిక ఆధారంగా ధరణి పోర్టల్‌ను ఎలా ప్రక్షాళన చేయాలో చూస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రైతులకు మంచి జరిగే ప్రతి సూచననూ స్వీకరిస్తామన్నారు. ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మా ప్రభుత్వం వచ్చాక ధరణిలో కొన్ని మార్పులు చేశాం. పోర్టల్ నిర్వహణను ఈ నెల ఒకటో తేదీ నుంచి విదేశీ సంస్థ నుంచి ఎన్ఐసీకి మార్చాం. 2020 ఆర్‌వోఆర్ చట్టంలో లోపాలు సరిచేసి 2024 ఆర్‌వోఆర్ చట్టం తెస్తున్నాం. కొత్త చట్టాన్ని రేపటి నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదింపజేస్తాం. ధరణి కొత్త యాప్, కొత్త చట్టం సామాన్య ప్రజలకు చాలా ఉపయోగపడుతుంది” అని అన్నారు. గత ప్రభుత్వం వీఆర్‌వో వ్యవస్థను రాత్రికి రాత్రే రద్దు చేసిందని, కానీ, రెవెన్యూ గ్రామాలకు ఒక అధికారి ..మిగతా 2లో

# ఫ్రీగా ఆధార్ అప్‌డేట్

**డిసెంబరు 14తో ముగుస్తున్న గడువు**

హైదరాబాద్ డిసెంబర్ 8 (నిఘా న్యూస్) ప్రస్తుతం ఏ పని చేయాలన్నా ఆధార్ కార్డు ఉండాల్సిందే. అంత ఉపయోగకరమైన ఆధార్ కార్డులో ఒక్క చిన్న పొరపాటు ఉన్నా ముఖ్యమైన పనులు నిలిచిపోవచ్చు. ఈ నేపథ్యంలో ఆధార్ కార్డులో ఉన్న తప్పులను సరిదిద్దుకునేందుకు కేంద్రం అవకాశాన్ని కల్పించింది. డిసెంబరు 14లోపు ఫ్రీగా ఆధార్ అప్‌డేట్ చేసుకునేందుకు కేంద్రం గడువు ఇచ్చింది. అంటే ఆధార్ ఫ్రీ అప్ డేట్‌కు ఇంకా వారం రోజుల సమయం మాత్రమే ఉంది. ఈలోగా ఆధార్ అప్‌డేట్ చేసుకోకపోతే ఆధార్ సెంటర్‌కు వెళ్లి రూ. 50 చెల్లించి అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. అయితే ఆన్‌లైన్‌లోనే ఈజీగా ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోవచ్చు. ఆధార్ కార్డును అప్ డేట్ ..మిగతా 2లో




## రైతులపై టియర్ గ్యాస్ ప్రయోగం

**పలువురికి గాయాలు, పాదయాత్రను నిలిపివేసిన రైతులు**



న్యూఢిల్లీ డిసెంబర్ 8 (నిఘా న్యూస్) పంటలకు కనీస మద్దతు ధర సహా 12 డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ చేపట్టిన చలో ఢిల్లీ పాదయాత్రను రైతు సంఘాల నేతలు తాత్కాలికంగా నిలిపివేశారు. శంభు సరిహద్దు వద్ద ఆదివారం మరోసారి పోలీసులు బాష్పవాయువు గోళాలు ప్రయోగించడం వల్ల కొందరు కర్షకులు గాయపడడమే ఇందుకు కారణం. పంజాబ్-హరియాణా సరిహద్దు శంభు మరోసారి ఉద్రిక్తంగా మారింది. చలో ఢిల్లీ పిలుపులో భాగంగా రైతులు తిరిగి ప్రారంభించిన పాదయాత్రను అడ్డుకునేందుకు పోలీసులు బహుళ ..మిగతా 2లో



## ఈ నెల 17న ఏపీలో రాష్ట్రపతి పర్యటన

మంగళగిరి ఎయిమ్స్ స్నాతకోత్సవానికి హాజరు

2



## కూటమి నాయకత్వానికి... మమతా బెనర్జీ సమర్థురాలు

2



# మొబైల్‌లోనే మీ సేవ యాప్

మొదటి పేజీ తరువాయి...

యాప్ రూప కల్పన చేశారు. మీ సేవలో మరో తొమ్మిది రకాల సర్వీసులను ప్రభుత్వం యాడ్ చేసినట్లు తెలిపారు. గ్యాప్ సర్టిఫికేట్.. సిటిజన్ నేమ్ చేంజ్ వంటి తొమ్మిది రకాల అంశాలను కొత్తగా అందుబాటులోకి తెచ్చామని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. ఇన్ని రోజులు ఫిజికల్‌గా వెళ్లి తీసుకునే అంశాను ఇక నుంచి మీ సేవ యాప్ నుంచే పొందే అవకాశం కల్పించామని మంత్రి తెలిపారు. అన్ని విభాగాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసి అభివృద్ధి ముందుకు సాగించాలని పని చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. డ్రగ్స్ కట్టడికి విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించేలా మిత్రా యాప్ రూపొందించామని మంత్రి తెలిపారు. చిన్న, మధ్య తరగతి సంస్థలను ఎంకరేజ్ చేయాలని పదేళ్ల తర్వాత కొత్త ఎంఎస్‌ఎంఈ పాలసీ తీసుకువచ్చామని చెప్పారు.

# ఏపీలో ఈ నెల 12న... మెగా జాబ్ మేళా

అమరావతి డిసెంబర్ 8 (నిఘా న్యూస్) ఏపీలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న లక్షల మంది యువతకు వాటి కల్పన కోసం ప్రభుత్వం వివిధ స్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా ప్రభుత్వం నేరుగా కాకపోయినా వివిధ రూపాల్లో జాబ్ మేళాల నిర్వహణను ప్రోత్సహిస్తోంది. ఇదే క్రమంలో రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఈనెల 12న ఆయన నియోజకవర్గం బనగానపల్లెలో మెగా జాబ్ మేళా నిర్వహణకు సిద్ధమయ్యారు. రాయలసీమలోని బనగానపల్లెలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతను దృష్టిలో ఉంచుకుని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వివిధ కంపెనీలతో మాట్లాడి ఈ జాబ్ మేళాను ఏర్పాటు చేయిస్తున్నారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇటీవల అర్జీల స్వీకరణ కార్యక్రమానికి ఎక్కువగా నిరుద్యోగ యువతీయువకులు తరలి రావడం, వారంతా ఉన్నత విద్యావంతులు అయినప్పటికీ సరైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక తన దృష్టికి తీసుకురావడంతో వారి కలను నెరవేర్చాలనే తపన, ఆలోచనలలో నుంచి ఈ మెగా జాబ్ మేళా పుట్టిందని ఆయన తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో నిరుద్యోగ యువత కోసం ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మంత్రి జనార్ధన్ రెడ్డి తెలిపారు. ఈ నెల 12 బీసీ జనార్థన్ రెడ్డి, ఆయన సతీమణి బీసీ ఇందిరమ్మల ఆధ్వర్యంలో బనగానపల్లెలోని నెహ్రూ ఇంగ్లీషు మీడియం స్కూల్ వేదికగా ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. ఈ జాబ్ మేళా ద్వారా 30కు పైగా కంపెనీలు బనగానపల్లెకు తరలి వస్తున్నట్లు తెలిపారు. దాదాపుగా వేయికి పైగా ఉద్యోగాలను ఇందులో భాగంగా భర్తీ చేయ బోతున్నారు. కాబట్టి ఈ ప్రాంతంలోని నిరుద్యోగులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరుతున్నారు.

# కూటమి నాయకత్వానికి... మమతా బెనర్జీ సమర్థురాలు

## ఇండియా బ్లాక్ లీడర్‌గా శరద్ పవార్ మద్దతు

ముంబై డిసెంబర్ 8 (నిఘా న్యూస్) ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్‌కు నాయకత్వం వహిస్తానన్న పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ వ్యాఖ్యలపై నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ స్పందించారు. తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి సమర్థ నాయకురాలని ఆయన ప్రశంసించారు. శనివారం కొల్హాపూర్‌లో జరిగిన మీడియా సమావేశంలో శరద్ పవార్ మాట్లాడారు. ప్రతిపక్ష కూటమికి నాయకత్వం వహించే ఉద్దేశం, హక్కు మమతా బెనర్జీకి ఉన్నాయని చెప్పారు. 'దేశంలో సమర్థ నాయకురాలు. కూటమికి నాయకత్వం గురించి చెప్పే హక్కు ఆమెకు ఉంది. ఆమె పార్లమెంటుకు పంపిన ఎంపీలు కష్టపడి పని చేయడంతోపాటు అవగాహన కలిగి ఉన్నవారు' అని అన్నారు. కాగా, హర్యానా, జమ్ముకశ్మీర్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర వైఫల్యాన్ని ఎదుర్కొంది. దీంతో ప్రతిపక్షాల 'ఇండియా' కూటమికి కాంగ్రెస్ నాయకత్వం వహించడంపై పలు ప్రాంతీయ పార్టీలు అసంతృప్తి వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో మమతా బెనర్జీ దీనిపై ఇటీవల స్పందించారు. 'ఇండియా' కూటమికి నాయకత్వం వహించడానికి సుముఖత వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా తన పాత్రను కొనసాగిస్తూనే ప్రతిపక్ష ఫ్రంట్‌ను నడిపే బాధ్యతను కూడా తాను నిర్వహించగలనని మీడియాతో అన్నారు.

# ఈ నెల 17న ఏపీలో రాష్ట్రపతి పర్యటన

## మంగళగిరి ఎయిమ్స్ స్నాత కోత్సవానికి హాజరు



అమరావతి డిసెంబర్ 8 (నిఘా న్యూస్) భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 17న ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించనున్నారు. గుంటూరులోని మంగళగిరి ఎయిమ్స్ వైద్యకళాశాల స్నాతకోత్సవానికి ఆమె రానున్నారు. రాష్ట్రపతి రాక సందర్భంగా జిల్లా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎయిమ్స్‌లో సంబంధిత వైద్యాధికారులతో పాటు నగరపాలక, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించి ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. రాష్ట్రపతి మంగళగిరికి చేరుకుని ఎయిమ్స్‌లోకి వచ్చే మార్గం, తిరిగి వెళ్లే మార్గంలో అధికారికంగా చేపట్టవలసిన భద్రత ఏర్పాట్లను సంబంధిత అధికారులు దగ్గరుండి పర్యవేక్షించాలని ఆదేశించారు. రాష్ట్రపతి పాల్గొనే సదస్సు ప్రధాన ఆడిటోరియాన్ని పరిశీలించి కార్యక్రమంలో పాల్గొనే వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు . కార్యక్రమానికి అవసరమైన పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, ఎల్ఈడీలను ముందుగానే ఏర్పాటే చేసి వాటి పనితీరును సరి చూసుకోవాలని ఆదేశించారు. వీఐపీలు, అధికారులు, ప్రముఖుల వాహన పార్కింగ్ ఏర్పాట్లపై సూచనలు చేశారు.

# ట్యాంక్ బండ్‌పై ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు

మొదటి పేజీ తరువాయి...





చేరుకున్నారు. కాగా, సీఎం రేవంత్ రెడ్డి నల్ల కళ్లజోడు పెట్టుకుని.. గోధుమ రంగు టీ షర్టులో స్మార్‌లుక్‌లో ఈ కార్యక్రమంలో దర్శనమిచ్చారు. మరోవైపు, ఎయిర్ షోకు సినీ హీరోయిన్లు మీనాక్షి చౌదరి, అంజలితోపాటు మరికొందరు సినీనటులు హాజరయ్యారు. ఇక, హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో హ్యాండీక్రాఫ్ట్స్, ఫుడ్ స్టాళ్లు ఏర్పాటు చేశారు. కాగా, ఐమ్యాక్స్ గ్రౌండ్స్‌లో గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ మ్యూజికల్ కాన్సర్ట్ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. పెద్ద ఎత్తున ప్రజలు హాజరై ఎంజాయ్ చేశారు. కాగా, ఈ కార్యక్రమాలకు భారీ స్పందన వస్తుందని ముందే అంచనా వేసిన అధికారులు పెద్ద త్తున ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. "నా చేతిలో తెలంగాణ వీలునామా, తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాట్ల పరిశీలన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయ ప్రాంగణ ప్రధాన ముఖద్వారం ముందు తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టాపనకు జరుగుతున్న ఏర్పాట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రితోపాటు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేమ్ నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆలిని మారుస్తారు కానీ... ఎవరైనా తల్లిని మారుస్తారా



హైదరాబాద్ డిసెంబర్ 8 (నిఘా న్యూస్) తెలంగాణ తల్లి రూపం మార్చడంపై టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర అసహనం వ్యక్తపరిచారు. ఆదివారం రాత్రి ఓ టీవీ ఛానల్ లో జరిగిన డిబేట్ లో ఆయన మాట్లాడుతూ ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి సాధించలేక పోయిందని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కు ఎందుకు ఓటేశామ అని ప్రతి గ్రామంలోనూ ప్రజలు పశ్చాత్తాప పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ భవన్ కు పంపిస్తామని ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రతిష్టించనున్న విగ్రహం తెలంగాణ తల్లిది కాదని, కాంగ్రెస్ తల్లి విగ్రహం అని ఆయన అన్నారు. సచివాలయం ముందున్న రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ప్రతిష్టించిన చోట తెలంగాణ తల్లి విగ్రహాన్ని తాము అధికారంలోకి వచ్చాక పునః ప్రతిష్ట చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం పీకిందని ఆయన పదేపదే సదరు డిబేట్ లో అనడం చర్చనీయాంశంగా మారింది. కాగా తెలంగాణ తల్లి రూపం మార్చడంపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ స్పందించారు. 'కాంగ్రెస్ ప్రభుత్వానిది మూర్ఖపు చర్య ఇది ప్రభుత్వాలు చేయాల్సిన పనులు ఇవేనా. అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ ఎల్పీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశాలకు హాజరవ్వాలని అంశాల వారీగా ప్రభుత్వాన్ని నిలదీయాలని దిశానిర్దేశం చేశారు.

### మార్చుకుంటూ పోతే ఎలా.?

ప్రభుత్వాలు సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని విగ్రహాలను మార్చుకుంటూ పోతే ఎలా అంటూ గులాబీ బాస్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు అసెంబ్లీ సమావేశాలకు రావాలి. అంశాల వారీగా ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలి. రైతుబంధు తెచ్చిన ఉద్దేశం, ప్రయోజనాలు వివరించాలి. ఉద్యమంలో తెలంగాణ తల్లి అందించిన స్ఫూర్తిని వివరించాలి. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విఫలమైంది. మూసీ, హైడ్రా విషయంలో ప్రభుత్వ వైఖరి, గురుకులాలు, విద్యా రంగంలో వైఫల్యాలను ఎండగట్టాలి. నిర్బంధ పాలన గురించి అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించాలి. కాంగ్రెస్ మేనిఫెస్టో ఆధారంగా వైఫల్యాలను ఎత్తిచూపాలి. ఫిబ్రవరి బహిరంగ సభలో సర్కారు వైఖరిని ఎండగడతాం. ఫిబ్రవరి తర్వాత పార్టీలో అన్ని కమిటీలు ఏర్పాటు చేస్తాం. కమిటీల ఏర్పాటు తర్వాత సభ్యత్వ నమోదు ప్రక్రియ చేపడతాం అని కేసీఆర్ పేర్కొన్నారు.

కాగా, ఇటీవల తెలంగాణ తల్లి కొత్త విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించింది. కుడి చేతిలో తెలంగాణ ప్రజలు అభయహస్తం చూపుతూ ఎడమ చేతిలో తెలంగాణలో పండించే ముఖ్యమైన పంటలను ధరించి తెలంగాణ ఆడబిడ్డల కట్టు, బొట్టు ఉట్టిపడేలా ప్రసన్న వదనంతో నిండైన రూపంలో విగ్రహాన్ని కొలువుదీర్చినట్లు ప్రభుత్వం చెబుతోంది. దీనిపై బీఆర్ఎస్ తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది. చేతిలో బతుకమ్మ ఉంటే బీఆర్ఎస్‌కు క్రెడిట్ ఉంటుందని, కాంగ్రెస్ వాళ్లు కావాలనే తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ తీసేశారు. హస్తం గుర్తు కనిపించేలా తెలంగాణ తల్లి అభయ హస్తం ఇస్తున్నట్లు కొత్త రూపం తీసుకొచ్చారని ఆరోపిస్తున్నారు. ఈ విగ్రహం సవతి తల్లి వంటిదని అసలైన తెలంగాణ విగ్రహం తమదే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలుగు తల్లి విగ్రహం నగలు, కిరీటంతో ఉంటే తెలంగాణ తల్లి విగ్రహం మాత్రం పేదరికంలో కనబడాలా అని ప్రశ్నించారు.

### పోటాపోటీగా విగ్రహావిష్కరణలు

సోమవారం అటు అధికార కాంగ్రెస్, ఇటు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు రెండూ పోటాపోటీగా విగ్రహాలను ఆవిష్కరించనున్నాయి. సోనియాగాంధీ పుట్టినరోజు, ఏడాది ప్రజాపాలన ముగింపు సంబురాలను ఘనంగా నిర్వహించేలా సర్కారు ఏర్పాట్లు చేస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి సచివాలయంలో కొత్త విగ్రహాన్ని ఆవిష్కరించనుండగా, మేడ్చల్ జిల్లా పాత కార్యాలయంలో తెలంగాణ తల్లి పాత విగ్రహాన్ని కేటీఆర్ పునరావిష్కరించనున్నారు. మరోవైపు, కేసీఆర్‌కు సైతం ప్రభుత్వం విగ్రహావిష్కరణకు రావాలని ఆహ్వానం పంపింది.

# ఫ్రీగా ఆధార్ అప్‌డేట్

మొదటి పేజీ తరువాయి...

చేసేందుకు మొదట ఉడాయ్ పోర్టల్ https://myaadhaar.uidai.gov.in/portal లోకి వెళ్లండి. తర్వాత ఎంటర్ ఆప్షన్ పై క్లిక్ చేయండి. మీ ఆధార్ నంబర్, క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి, 'సెండ్ ఓటిపి ఆప్షన్ పై ప్రెస్ చేయండి. మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ఓటీపీ వచ్చిన తర్వాత, దాన్ని నమోదు చేసి ఎంటర్ ఆప్షన్‌పై క్లిక్ చేయండి. పేరు లేదా చిరునామా వంటి మీరు అప్ డేట్ చేయాలనుకుంటున్న వివరాలు ఉన్న ఆప్షన్ ను ఎంచుకోండి. అందుకు సంబంధించిన కొన్ని డాక్యుమెంట్లను అప్ లోడ్ చేసి సబ్మిట్ ఆప్షన్ పై క్లిక్ చేయండి. ఇలా సింపుల్‌గా ఆధార్ కార్డును ఉచితంగా అప్ డేట్ చేసుకుకోవచ్చు. అప్ డేట్ చేసిన ఏడు పనిదినాల తర్వాత అప్ డేట్ అయిన కొత్త ఆధార్ కార్డును పొందొచ్చు. అయితే వేలిముద్రలు, ఐరిస్ స్కాన్‌లు, ఫొటోగ్రాఫ్‌ల వంటి బయోమెట్రిక్ అప్ డేట్ కోసం సమీపంలోని ఆధార్ కేంద్రాన్ని సందర్శించాలి.

### ఆధార్ ఎందుకు అవసరం

వివిధ ప్రభుత్వ సేవలను పొందడానికి ఆధార్ కార్డు తప్పనిసరి. అలాగే ఆధార్ గుర్తింపు కార్డుగానూ పనికొస్తుంది. అడ్రస్, వయసు నిర్ధరణ ప్రూఫ్ గా ఉపయోగపడుతుంది. అలాగే బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయడానికి, అలాగే కేవీసీ ధ్రువీకరణకు ఆధార్ తప్పనిసరి. పాస్ పోర్టు, రెసిడెన్స్ సర్టిఫికెట్ కోసం ఆధార్ కార్డు ప్రూఫ్ గా యూజ్ అవుతుంది. అలాగే ఆధార్ ఫేస్ అథెంటికేషన్ ద్వారా పెన్షనర్లు ఇంటి నుంచి వెళ్లకుండానే డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు లేదా జీవన్ ప్రమాణ్‌ను రూపొందించుకోవచ్చు.

### ఒకవేళ ఆధార్ కార్డు పోతే ఏం చేయాలి.

కొంతమంది అనుకోకుండా ఆధార్ కార్డును పోగొట్టుకుంటారు. అప్పుడు కొత్త కార్డును పొందేందుకు ఇలా చెయ్యాలి.

ముందుగా యూఐడీఏఐ అధికారిక వెబ్ సైట్‌లో (https://uidai.gov.in) లాగిన్ అవ్వాలి. దాని తర్వాత వచ్చే విండోలో ఎన్‌రోల్ మెంట్ ఐడీ రిట్రైవ్(ఈఐడీ/యూఐడీ) అనే ఆప్షన్ పై క్లిక్ చేయాలి.

ఆ తర్వాత అడిగిన సమాచారాన్ని అందించి గెట్ ఓటీపీ అనే ఆప్షన్ పై క్లిక్ చేయాలి.

రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. దానిని ఎంటర్ చేసి సబ్మిట్ బటన్ నొక్కాలి.దాంతో మీ ఆధార్ కార్డు ఎన్‌రోల్‌మెంట్ ఐడీ నంబర్ కంప్యూటర్ స్క్రీన్ పై కనిపిస్తుంది. దాంతో ఆధార్ కార్డును డౌన్ లోడ్ చేసుకోవచ్చు.అలాగే మీ ఆధార్ ఎన్‌లోర్‌మెంట్ ఐడీని పొందేందుకు హెల్ప్ లైన్ నంబరు 1947కి కాల్ చేయవచ్చు. అలాగే ఐవీఆర్ సిస్టమ్ ద్వారా కూడా ఆధార్ కార్డు ఎన్‌రోల్ మెంట్ నంబరును పొందొచ్చు.

# సీఎం రేవంత్ వైఖరితో తెలంగాణ ప్రగతి మసకబారింది

## మాజీ మంత్రి హరీశ్‌రావు




హైదరాబాద్ డిసెంబర్ 8 (నిఘా న్యూస్) సీఎం రేవంత్‌రెడ్డి అపరిపక్వ వైఖరితో తెలంగాణ ప్రగతి మసకబారిందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి అపరిపక్వ వైఖరితో తెలంగాణ ప్రగతి మసకబారిందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. సీఎం నిర్వహిస్తున్న శాఖల్లోనూ పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ (%జశీఅస్త్రతీవం౦%) ప్రభుత్వ సంవత్సర పాలనపై 'ఏడాది పాలన-ఎడతెగని వంచన' పేరిట భారాస ఛార్జ్‌షీట్‌ను తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఆయన విమర్శలు గుప్పించారు. "ముగ్గురు మంత్రులున్నా.. ఖమ్మంలో వరద సహాయక చర్యల్లో ప్రభుత్వం విఫలమైంది. వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్తుంటే రాళ్ల దాడి చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం విఫలమైంది. అశాంతి, అలజడితో రాష్ట్రం అట్టుడుకుతోంది. కాంగ్రెస్ హయాంలో 9 చోట్ల మతకలహాలు జరిగాయి. హైడ్రా పేరిట కూల్చివేతలు ప్రారంభించి అరాచకం సృష్టించారు. మద్యం విక్రయాలు పెంచాలని మెమోలు ఇచ్చారు. గాంధీభవన్‌లో ఇచ్చే సూచనల ఆధారంగా చట్టాలు చేస్తున్నారు" అని హరీశ్‌రావు ఆరోపించారు.



# రైతులపై టియర్ గ్యాస్ ప్రయోగం

మొదటి పేజీ తరువాయి...

అంచెల బారికేడ్లను ఏర్పాటు చేశారు. రైతులు వాటిని దాటుకొని వెళ్లే ప్రయత్నం చేయగా- పోలీసులు వారిని చెదరగొట్టేందుకు బాష్పవాయు గోళాలను ప్రయోగించారు. ఈ ఘటనలో కొందరు కర్షకులు గాయపడ్డారు. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఈరోజుకు చలో దిల్లీ పాదయాత్రను నిలిపివేస్తున్నట్లు రైతు సంఘాల నేతలు ప్రకటించారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించటం సహా ఇతర డిమాండ్లు పరిష్కరించాలని శుక్రవారం సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా సారథ్యంలో 101మంది రైతులు చలో ఢిల్లీ పేరుతో పాదయాత్ర మొదలుపెట్టారు. పంజాబ్-హరియాణా సరిహద్దు శంభు వద్ద పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఇరువర్గాల మధ్య తోపులాట జరిగి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయు గోళాలను ప్రయోగించారు. కొందరు గాయపడగా- రైతులు పాదయాత్రను తాత్కాలికంగా నిలిపేశారు. తమ డిమాండ్లపై చర్చలు జరిపేందుకు ప్రభుత్వానికి ఆదివారం వరకు గడువు ఇస్తున్నట్లు రైతు సంఘాల నేతలు ప్రకటించారు. అయితే ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేనందున చలో ఢిల్లీ పాదయాత్రను తిరిగి ప్రారంభిస్తామని ఈ ఉదయం తెలిపారు. దీంతో హరియాణా ప్రభుత్వం భారీగా పోలీసులను, పారామిలిటరీ బలగాలను మోహరించింది. ఈ మధ్యాహ్నం 12 గంటలకు రైతులు తిరిగి పాదయాత్ర మొదలు పెట్టేందుకు సిద్ధం కాగా అనుమతి ఉంటే చూపించాలని హరియాణా పోలీసులు కోరారు. రైతులు ఆ విషయాన్ని పట్టించుకోకుండా ముందుకు కదిలారు. పోలీసులు మరోసారి బాష్పవాయు గోళాలను ప్రయోగించారు. దీంతో శంభు ప్రాంతం తీవ్ర ఉద్రిక్తంగా మారింది.




# ధరణిలో మార్పులపై సమీక్ష

మొదటి పేజీ తరువాయి...

ఉండాలని స్థానికులు కోరుకుంటున్నారని చెప్పారు. 2004-2014 మధ్య కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం 25 లక్షల ఇళ్లు నిర్మించి ఇచ్చిందని మంత్రి పొంగులేటి అన్నారు. అయితే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014- 2023 మధ్య కాలంలో కేవలం 1.52 లక్షల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు మాత్రమే టెండర్లు పిలిచారన్నారు. గత ప్రభుత్వం చేయలేని అభివృద్ధిని చేసి చూపించామని, ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహంపైనా భారాస రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. ఫామ్‌హౌస్‌లో కూర్చొని కబుర్లు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. త్వరలోనే సర్వే వ్యవస్థను కూడా పటిష్ఠం చేస్తామని, ఇందుకోసం 1000 సర్వేయర్ల పోస్టులను భర్తీ చేస్తామని పొంగులేటి తెలిపారు.

# తొక్కిసలాట ఘటన కోలుకుంటున్న బాలుడు

హైదరాబాద్ డిసెంబర్ 8 (నిఘా న్యూస్): సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి ముగ్గురిని అరెస్టు చేసినట్టు చిక్కడపల్లి ఏసీపీ రమేశ్ కుమార్ తెలిపారు. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద ఈనెల 4వ తేదీ రాత్రి పుష్ప-2 బెనిఫిట్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతి చెందగా, బాలుడు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు సినీ నటుడు అల్లు అర్జున్‌తో పాటు సంధ్య థియేటర్ యాజమాన్యంపై వివిధ సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. బేగంపేట కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ పరిస్థితి ఆశాజనకంగా ఉందని ఏసీపీ తెలిపారు. భగవంతుడి దయతో బాలుడు పూర్తిగా కోలుకోవాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. సంధ్య థియేటర్ సంబంధించిన పత్రాలు క్షుణ్ణంగా పరిశీలించాం. థియేటర్ యాజమాన్యంలో 8మంది పార్ట్‌నర్స్ ఉన్నారు. వీరిలో ప్రతి ఒక్కరూ ఘటనకు బాధ్యులే. యజమానుల్లో ఒకరైన సందీప్, లోయర్ బాల్కనీ, అప్పర్ బాల్కనీ ఇన్‌ఛార్జి విజయ్ చందర్, సీనియర్ మేనేజర్ నాగరాజును అరెస్టును చేసి ఇప్పటికే చంచల్‌గూడ జైలుకు పంపించినామని ఏసీపీ తెలిపారు.



రామంతపూర్ సత్య నారాయణ స్వామి గుడిలో ఆదివారం ఇరుముడి కట్టుకొని శబరిమలై బయలు దేరిన తవిడబోయిన గిరిబాబు గురుస్వామి, పబ్బోజు బిక్షపతి గురుస్వామి, ఎడ్ల శంకరయ్య, పబ్బోజు నవీన్ చారి, ఉదయ్ కుమార్, టి.ప్రవీణ్, బ్రహ్మాచారి తదితరులు.

*-రామంతపూర్, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):*

## యువజన కాంగ్రెస్ నేతలకు జలీల్ పాషా సన్మానం



**రామంతాపూర్, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో విజయం సాధించిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి తోట శంకర్, ఉప్పల్ నియోజకవర్గం ఉపాధ్యక్షుడి మొహమ్మద్ షకీల్, ఉప్పల్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి దొంతరవేణి స్వామి, హబ్సిగూడ డివిజన్ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ నయీమ్, రామంతపూర్ డివిజన్ కి చెందిన యువ నాయకులు భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎం.ఏ.జలీల్ పాషా ఆధ్వర్యంలో వారిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల్ని ప్రజలకు చేరువ అయ్యేలా అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ రఫీక్, మహమ్మద్ మతిన్, సూర్య, సాయి, మోసిన్ అంజయ్య, రబ్బాని, రఫిక్ రహీం ఇస్మాయిల్ సంతోష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## బీదర్ నుండి కురుమల పాదయాత్ర

### గతంలో ఉన్న ఎస్ ఎన్ టి ప్రత్యేక రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్






**కంగ్టి, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల కేంద్రం నుండి స్థానిక బీరప్ప మందిరం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి కురుమ యువత ఆధ్వర్యంలో బీరప్ప ఆలయం నుండి పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ సంచార జీవనం కొనసాగిస్తున్న కురుమలను (ఎస్ ఎన్ టి) రిజర్వేషన్ అమలు చేసి వారి ఆర్థిక సామాజిక విద్యా ఉద్యోగాలలో సమూలంగా మార్పులు తీసుకు రావలసిన అవసరం ఉంది. గతంలో ఉన్న (ఎస్ ఎన్ టి) రిజర్వేషన్ అమలో ఉండేది గత ప్రభుత్వం ఎలాంటి గణాంకాలు చేయకుండానే రిజర్వేషన్ రద్దు చేయడం దురదృష్టకరం అన్నారు. అలాగే కర్ణాటక రాష్ట్రంలో కురుమలను ఎస్సీ లేదా ఎస్టిలుగా చలామణి అవుతున్నారని వివరించారు. తెలంగాణలో కురుములను ఎస్సీ లేదా ఎస్టీ జాబితాలో చేర్చాలని వారు డిమాండ్ చేశారు. అలాగే రిజర్వేషన్ కోసం పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని భవిష్యత్ కార్యాచరణ దశల వారీగా చేపడుతామని తెలిపారు. కార్యక్రమంలో సంగ్రామ్ శ్రీకాంత్ సంతోష్ జ్ఞానేశ్వర్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్ లో ఘనంగా ప్రజా పాలన ఉత్సవం



**రామంతాపూర్, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** ఉప్పల్ సర్కిల్ లోని రామంతాపూర్ ఓల్డ్ విలేజ్ లో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు ఘనంగా జరిగాయి. రామంతాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో జరిగిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలకు ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏడాది కాలంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను గురించి ఈ సందర్భంగా వివరించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అర్హులందరికీ చేరువయ్యేలా అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తౌఫిక్ ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ జలీల్ పాషా , గరిక సుధాకర్, గుండమనేని భాస్కర్ గంగపుత్ర, సతీష్ గౌడ్, ముత్యాల బాబు, బుల్లెట్ అశోక్, నామ్ రాజీ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, సందీప్, అరుణ్ సాయి, భాస్కర్ నయీమ్ సంధ్యారాణి ముత్యాల లక్ష్మణ్ హస్మత్ పశ పబ గణేష్, సచిన్ తోట శంకర్ పెద్ద జంగయ్య నాసు రమేష్, సీమకండ్ల జంగయ్య అంబిక, గాయత్రి, విజయ్, నర్సింహా, నాగరాజ్, సాయి, చింటు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల జేపీసీ ఆవిర్భావం

**వలిగొండ, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఆదివారం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కమిటీ చైర్మన్ సుల్తానా యాదగిరి చేతుల మీదుగా రాష్ట్ర కార్యదర్శిగా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా సంగిశెట్టి క్రిష్టఫర్ ను రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా మంటి రమేష్ ను వలిగొండ మండల అధ్యక్షులుగా గాజుల యాదగిరిని అలాగే మహిళా కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా పిట్టల విజయలక్ష్మి యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా చేర్యాల సుగుణమ్మను ఏకగ్రీవంగా ఎన్నికైన వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సుల్తానా యాదగిరి వైస్ చైర్మన్ బత్తుల సోమయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ఉద్యమకారులను ఝూర?ండ్ రాష్ట్రంలో అమలు చేసినట్లుగానే గుర్తించినట్లుగానే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకాలకు ఇచ్చిన హామీలను 25 వేల రూపాయల పెన్షన్ 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఆదుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రపుల్ల రాంరెడ్డి,కోశాధికారి చంద్రశేఖర్



ప్రసాద్ మంత్రి లింగయ్య,మాధవి, గంగదారి సత్తయ్య, పబ్బు లక్ష్మయ్య, నల్లబోలు వెంకటేశం, జోగు యాదయ్య, మొగిలిపాక నరసింహా, నకిరేకంటి నరసింహ, మద్రి మహేష్, కాడిగల్ల లింగయ్య, తెలంగాణ ఉద్యమకారుల కళాకారుల వేదిక యాదగిరి బృందం తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండలో సిపిఎం బైక్ ర్యాలీ

**వలిగొండ, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ డిసెంబర్ 15,16,17 తేదీల్లో చౌటుప్పల్ లో జరుగు సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభల సందర్భంగా 15వ తేదీన జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో సిపిఎం బైక్ యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎం మూడవ జిల్లా మహాసభల సందర్భంగా చౌటుప్పల్ పట్టణంలో 15వ తేదీన పదివేల మందితో భారీ బహిరంగ సభను నిర్వహించడం జరుగుతుందని ఈ బహిరంగ సభకు పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి లతోపాటు రాష్ట్ర నాయకత్వం పాల్గొంటారని తెలిపారు. ఈ బహిరంగ సభకు మండల వ్యాప్తంగా భారీ జన సమీకరణ చేయనున్నట్లు వారు తెలిపారు ప్రజలు కార్మికులు కర్షకులు వివిధ వృత్తిదారులు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభల్లో సిపిఎం గత మూడు సంవత్సరాల కాలంలో నిర్వహించిన ప్రజా పోరాటాలను చర్చించి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, మెరుగు



వెంకటేశం,కూర శ్రీనివాస్, వాకిటి వెంకటరెడ్డి, కందడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, కలుకూరి రామచంద్రర్,బుగ్గ చంద్రమౌళి, కవిడే సురేష్,దుబ్బ లింగం, నాయకులు దొడ్డి బిక్షపతి, పలుసం స్వామి, దయ్యాల మల్లేశం,పలుసం లింగం,సిర్పంగి శ్రీరాములు,గుండెపూరి నర్సింహా,చేగూరి నరసింహ, కొండూరు సత్తయ్య,సల్ల ఐలయ్య, తుమ్మల నర్సిరెడ్డి, నారి జంగయ్య,ద్యానబోయిన యాదగిరి,ఆకుల రాజు,మారబోయిన ముత్యాలు, బత్తుల నరసింహ,తొర్పునూరు శంకరయ్య,బత్తుల పురుషోత్తం, పెద్దగోని భీమరాజు, మొగిలిపాక జంగయ్య, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# నేటి రెవిన్యూ సదస్సుకు మంత్రి సవిత రాక

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** మండలంలోని దొరసానిపల్లె రెవిన్యూ సదస్సులో సోమవారం జిల్లా ఇంచార్జి మంత్రి సవిత పాల్గొంటున్నారని తహసీల్దార్ గంగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు, రెవెన్యూ వివాదాలు, సమస్యలను అధికారులకు తెలియజేసి పరిష్కారం పొందాలన్నారు. అలాగే ప్రతి ఇంటికి వీఆర్వో, ఆర్ ఐ, తహసిల్దార్, రెవెన్యూ సిబ్బంది రికార్డులతో వచ్చి ప్రజలకు అవసరమైన వివరాలను తెలియజేస్తారని వాటిని పరిశీలించి ఏవైనా మార్పులుంటే వాటిని విచారణ చేసి సరి చేస్తారని వివరించారు. భూ రికార్డులకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు




పరిశీలించుకున్న తర్వాత ప్రజల నుండి ఆమోదపత్రం కూడా తీసుకుంటామన్నారు. గ్రామ సభల్లో రెవెన్యూ సిబ్బంది అర్జీలకు స్వీకరించి ఫిర్యాదుదారునికి రసీదు ఇచ్చి ఆన్లైన్లో నమోదు చేస్తారన్నారు. అలాగే పట్టాదారు రైతు ఆధారు నెంబరు, ఫోన్ నెంబరు, సర్వే నెంబరు లాంటి అంశాలను పరిశీలించుకోవచ్చునని తెలిపారు. ఏదైనా పొరపాట్లు దొర్లితే వాటిని అక్కడికక్కడే మార్పులు చేపట్టడం జరుగుతుందన్నారు. రెవెన్యూ రికార్డుల్లో తప్పులు దొర్లినా వాటిని మార్పులు చేస్తామన్నారు. గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులు నిశితంగా పరిశీలించి సమస్యలకు పరిష్కార మార్గం చూపుతారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ గ్రామసభలో పాల్గొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని సూచించారు.

# అటవీ ప్రాంతాలలో పోలీసుల విస్తృత తనిఖీలు

### ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్

**ఏటూరు నాగారం, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** రాష్ట్ర సరిహద్దు గ్రామీణ అటవీ ప్రాంతాలలో ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఆదివారం సివిల్, సిఆర్పిఎఫ్ ప్రత్యేక బలగాలతో పోలీసుల విస్తృత తనిఖీలు నిర్వహించారు. కాగా మావోయిస్టుల వారోత్సవాలు నేడు చివరి రోజు కావడం, చల్పాక అడవుల్లో జరిగిన ఎన్కౌంటర్ ను నిరసిస్తూ మావోయిస్టులు డిసెంబర్ 9న, బందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో మావోయిస్టులు ప్రతీకార చర్యలకు పాల్పడే అవకాశం ఉండడంతో ముందస్తు చర్యల్లో భాగంగా ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు పోలీస్ బలగాలు పెద్ద ఎత్తున మొహరించి తెలంగాణ, చతిస్గడ్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలు అయిన అటవీ గ్రామీణ ప్రాంతాలు ముల్లకట్ట సమీపంలో గల వంతెన జాతీయ ప్రధాన రహదారి 163 పై రొయ్యూరు గ్రామ శివారులో విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. సరిహద్దు పరిసర గ్రామాలు గుత్తి కోయ గుడాలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలను ముమ్మరం చేశారు. అంతే కాకుండా మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండు కూడలిలో గల ప్రధాన రహదారిపై వాహనాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎస్సై



తాజుద్దీన్, వాహనదారులు వాహన ధ్రువీకరణ పత్రాలు, వారి గుర్తింపు కార్డులను పరిశీలిస్తూ వివరాలు అడిగి తెలుసుకుంటూ అనుమానితులను అదుపులో తీసుకొని విచారించి వదిలేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సివిల్, సిఆర్పి ఎఫ్ ప్రత్యేక బలగాలు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**మేడ్చల్, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆడ పిల్లల పెండ్లి అందించే కళ్యాణ లక్ష్మీ పథకం పేదింటి పెండ్లికి ఎంతో ఎంతో భరోసా ఇస్తుందని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఆదివారం మేడ్చల్ మున్సిపాలిటీ శివ సాయి ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి శామీర్పేట్ మండల్ ఉమ్మడి మేడ్చల్ మండలాల పరిధిలో లబ్ధి దారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,




మాజీమంత్రి ఎమ్మెల్యే చామకుర మల్లారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంవత్సర కాలంలోనే అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుపరిచి రాష్ట్రాన్ని ప్రజా పాలన దిశగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు ఆర్థికంగా నిలదొక్కోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, మేడ్చల్ మున్సిపాలిటీ ఛైర్మెన్ మర్రి దీపిక రెడ్డి,జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శాంతి గౌడ్, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, తహసిల్దార్లు, డిప్యూటీ తహసీల్దారులు, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు వైస్ ఛైర్మెన్ ప్రభాకర్, మేడ్చల్ మండల్ అధ్యక్షులు రమణ రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్, తూంకుంట మున్సిపాలిటీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## మహా పడిపూజలో కార్పొరేటర్ దంపతులు



**ఉప్పల్, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** ఉప్పల్ నిర్వహించిన అయ్యప్ప స్వామి మహాపడి పూజలో ఎంపీఆర్ పాల్గొన్నారు. ఉప్పల్ వెంకటేశ్వర కాలనీ మేఘన అపార్ట్ మెంట్స్ లో గడ్డం శేఖర్ రెడ్డి అద్వర్యంలో లక్ష్మా రెడ్డి కాలనీలో మేకల తరుణ్ రెడ్డి, పృథ్వీ రెడ్డి అద్వర్యం లో నిర్వహించిన మహాపడి పూజకు ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి పూజలు నిర్వహించారు.

## గంగమ్మ జాతర వేడుకలు ప్రారంభం



**శ్రీకాళహస్తి, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పట్టణంలో ఈనెల 10 11 తారీఖులో జరగబోయే ఏడు గంగమ్మ జాతర వేడుకల్లో భాగంగా ఆదివారం ప్రారంభయ్యాయి. ఏడు గంగమ్మల జాతర ముందుగా ఏడు గంగమ్మల జాతరలో రెండో గంగమ్మ బేరి వారి మండపం గంగమ్మ రాయికి రజక వంశీయులు సంజాకుల గురవయ్య సంజాకుల బాలసుబ్రమణ్యం గంగమ్మకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి దీప దూప నైవేద్యం హారతి సమర్పించారు. ఈ కార్యక్రమంలో బేరి వారి మండప కమిటీ సభ్యులు కోటి వజ్రాల కిషోర్ నాగమల్లి దుర్గాప్రసాద్ కిరణ్ రాజా సుబ్బు సంజాకుల మురళి తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఉదయ్

**భువనగిరి, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** వలిగొండ పట్టణ కేంద్రానికి చెందిన బుగ్గ ఉదయ్ గత రెండు నెలల కింద జరిగినటువంటి యువజన కాంగ్రెస్ ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ భువనగిరి అసెంబ్లీ జనరల్ సెక్రెటరీగా గెలుపొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



గతంలో యువజన కాంగ్రెస్ లో వివిధ స్థాయిలో పనిచేసి పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కృషి చేశానన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టే సంక్షేమ పథకాలను, ప్రతి ఒక్క కార్యక్రమాన్ని ప్రజలకు చేరే విధంగా శక్తి వంచన లేకుండా పనిచేస్తానని, రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆయన అన్నారు. తనకు ఈ అవకాశాన్ని కల్పించిన స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తనకు ఓటు వేసి గెలిపించిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.


## ఘనంగా కంఠమహేశ్వర స్వామి బోనాలు




**వలిగొండ, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామంలో ఆదివారం శ్రీ కంఠ మహేశ్వరస్వామి బోనాల పండుగ ను గౌడ కులస్తులు భక్తిశ్రద్ధలతో, డప్పు చప్పులతో, శివసత్తుల నాట్యాలతో, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కంఠమహేశ్వర స్వామికి కొత్త కుండలో నైవేద్యం తయారుచేసి స్వామివారికి సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు జువ్వగాని స్వామి గౌడ్, మార్క సత్యనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ గౌడ్, జువ్వగాని శ్రీనివాస్ గౌడ్,జువ్వగాని సుమన్, బందారపు అనిల్, జువ్వగాని భిక్షపతి, జువ్వగాని లచ్చయ్య,బద్దం నర్సింహా గౌడ్, జువ్వగాని మల్లయ్య గౌడ్,బందారపు నగేష్, జువ్వగాని నర్సింహా, జువ్వగాని శ్రీహరి, జువ్వగాని నరేష్, బందారపు హరిబాబు, జువ్వగాని రాములు జువ్వాగానిస్వామి, దంతూరి శంకరయ్య, కమ్మంపాటి రమేష్, నల్లమాస దయాకర్, నల్లమాస ధనుంజయ, మాధ చంద్రయ్య, దంతూరి నర్సింహా, దంతూరి రమేష్ బంధారపు నవీన్ గౌడ్, శ్రీకాంత్ బద్దం శివ, కమ్మంపాటి శివ, తదితరులు పాల్గొన్నారు.

# 'టచ్' పిడికిట్లో మానవాళి విలవిల, బంధం, బంధుత్వం మటు మాయం

- బంధాలను బంధుత్వాలను తినేసింది.
- ఇరుగుపొరుగుతో దోస్తీని మింగేసింది.
- మనిషి మెమోరీని తినేసింది.
- రేడియోను మింగేసింది. కెమెరాను మాయం చేసింది.
- థియేటర్ లేదు నాటకం లేదు. టీవీ లేదు.
- ఆట లేదు పాట లేదు. ఆఖరికి ఇదే బ్యాంకు ఇదే హొటల్ ఇదే కిరాణా షాపు,
- ఇదే డా.ఇదే జ్యోతిష్కుడు అసలు మార్కెట్ అంటేనే ఇది.





**ప్రొద్దుటూరు, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** ట్రింగ్... ట్రింగ్... హాలో... అంటూ టచ్ లోనే మనిషి జీవితం పడిపోయింది. బంధం, బంధుత్వం మటుమాయమైపోయింది. ఆట పాట కనుమరుగై, అంతా వర్క్ ఫ్రమ్ ఫోనే అయింది. వివరాల్లోకెళితే హలో హలో.. గురూ.. అన్న పలకరింపుతో మనిషి దరి చేరిన ఫోన్ రోజు రోజుకు అభివృద్ధి చెంది స్మార్ట్ ఫోన్ గా మారితే. టచ్ తోనే జీవితం అది లేనిదే ముందుకు సాగలేనేమో అనేవిధంగా మనిషి పిచ్చోడై చివరికి స్మార్ట్ ఫోన్కు బానిసగా మారిపోయాడు. స్మార్ట్ ఫోన్ మనిషి దినచర్యలో ముఖ్యభూమిక పోషిస్తోంది. ఇది మాటామంతితో ఆగక పోస్ట్ కార్డులను తినేసింది. గడియారాన్ని తినేసింది. టార్చ్ లైటును తినేసింది. పుస్తకాలను తినేసింది. టేప్ రికార్డరును తినేసింది. క్యాలిక్యులేటరును తినేసింది. బంధాలను బంధుత్వాలను తినేసింది. ఇరుగుపొరుగుతో దోస్తీ తినేసింది. మనిషి మెమోరీని తినేసింది. రేడియోను మింగేసింది. కెమెరాను మాయం చేసింది. థియేటర్ లేదు. నాటకం లేదు. టీ వీ లేదు. ఆట లేదు. పాట లేదు. ఆఖరికి ఇదే బ్యాంకు. ఇదే హొటల్. ఇదే కిరాణా షాపు, ఇదే డాక్టర్. ఇదే జ్యోతిష్కుడు. అసలు మార్కెట్ అంటేనే ఇది. అంతా వర్క్ ఫ్రమ్ ఫోనే అన్న చందంగా మనిషి జీవితాన్ని మార్చేసింది. ఈ స్మార్ట్ ఫోన్ మనిషి జీవితాన్నే కాకుండా నేడు మొత్తం ప్రపంచాన్నే శాసిస్తోంది.

స్మార్ట్ గా మారిన ఫోన్, ఒకప్పుడు బంధు మిత్రులతో కలిసి మాట్లాడాలంటే తాము వీలు కల్పించుకొని వారు వున్న ప్రదేశాలకు వెళ్ళి వారి బాగోగులు, కష్టసుఖాలు తెలుసుకొని రెండు మూడు రోజులు అక్కడే వుండి కలిసిమెలిసి సంతోషంగా గడిపి వచ్చేవారు. బంధుమిత్రులు కూడా అలానే తమ ఇంటికి వచ్చి ఒకరికొకరుప్రేమ ఆప్యాయతలను పంచుకొని కాలం వెళ్లబుచ్చేవారు. పనులు ఎక్కువై పోలేని పరిస్థితి వస్తే పోస్ట్ కార్డు ద్వారా ఉత్తరము వ్రాసి పంపి వారివారి బాగోగులు తెలుసుకునేవారు. కాలక్రమేణా మానవ మేధా సంపత్తితో ఫోన్ అందుబాటులోకి వచ్చింది. గ్రామాలలోని మోతుబరులు తమతమ ఇళ్లలో ఫోన్ ఏర్పాటుచేసుకొని వారి బంధుమిత్రుల బాగోగులను ఫోన్ ద్వారా తెలుసుకునేవారు. అభివృద్ధిలో భాగంగా రానురాను గ్రామాలలోని రైతులు అక్కడక్కడా ఫోన్లు ఏర్పాటు చేసుకొని తమ బంధుగణం బాగోగులతో పాటు తమ ఇరుగుపొరుగు వారి బాగోగులు కూడా తెలుసుకొని సమాచారం తెలియజేసేవారు. గ్రామాలలో ఫోన్లు ఏర్పాటు చేయడంతో ఉత్తర ప్రత్యుత్తరాలు ఆగిపోయాయి. రానురాను పోస్ట్ కార్డు మాయమైంది. పోస్ట్ కార్డు స్థానంలో ఫోను చేతికి వచ్చింది. దేశ విదేశాలలో ఉంటున్న వారికోసం మండల తాలూకా కేంద్రాలలో అక్కడక్కడా ఎస్టీడీ బూతులు ఏర్పాటయ్యాయి. దీనిని వ్యాపారం చేసుకుని కొందరు జీవించేవారు. కాలం మారింది. సాధారణ ఫోన్ నుండి మనిషి చేతిలోకి టచ్ ఫోన్ వచ్చింది. ఎక్కడ ఉన్నా కేవలం వినడమే కాకుండా తమ వారిని వీడియోలో 'చూస్తూ మాట్లాడుకోవడం తమవారిని దగ్గరగా చూసినట్లు భావవ్యక్తీకరణలు కనబరచుకోవడం వచ్చింది. టచ్ ఫోన్లు రావడంతో కాలక్రమేణా ఎస్టీడీ బూతులు మటు మాయమయ్యాయి. నిద్రలేచింది మొదలు టచ్ ఫోన్ ద్వారా శుభోదయం, శుభమధ్యాహ్నం శుభసాయంత్రం శుభరాత్రి అంటూ ఫోటోలకు మెసేజ్ కలిపి పంపుకొని ఒకరికొకరు టచ్ లోకి రావడం దినచర్యగా మారింది. అవసరం వున్నప్పుడు ఫోన్ చేసి మాట్లాడుకుంటూ తమ హావాభావాలు పంచుకుంటూ కాలక్షేపం చేయడం పరిపాటు అయింది. అంతేకాదు మార్కెట్ లోని కిరాణా షాప్ నుండి నెలసరి దినుసులు తెచ్చుకోవాలన్నా, హొటల్ ఫుడ్ ఆర్డర్ చేయాలన్నా.. బ్యాంకు లావాదేవీలు కొనసాగించాలన్నా.. జ్యోతిష్యం, వైద్య సలహాలు తీసుకోవాలన్నా అంతా వర్క్ ఫ్రమ్ ఫోనే.. ఇంట కూర్చొని కాలు కదపకుండా అన్ని వ్యవహారాలు ఫోన్ ద్వారానే సంసారం సాగిస్తున్నవారు ఎక్కువై పోయారు.

పెడదారిపడుతున్న యువత, స్మార్ట్ఫ్ ఫోన్ పెద్దవారికి తోటి వారి బాగోగులు, ఇంటి అవసరాలు, ఆఫీస్ పనులకు, పిల్లలకు ఆటవిడుపు వైసనంగా ఉపయోగపడితే. నేటి యువత దీనిని చెడు వ్యసనాలకు ఉపయోగిస్తూ పెడదారి పడుతున్నారు. నేటి యువత స్మార్ట్ ఫోన్లో అశ్లీల చిత్రాలను డౌన్లోడ్ చేసుకొని వికృతంగా చూస్తూ ఆడపిల్లల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తూ దుచ్చర్యలకు పాల్పడుతున్నారు. అసలు కొందరు యువతకు స్మార్ట్ ఫోన్ ఒ ఫోన్ ఒక సెక్స్ రాకెట్ లాగా ఉపయోగపడుతోంది. అంతేకాదు లవ్ ముసుగులో ఆడపిల్లలకు అసభ్యకర మెసేజ్ లు పంపుతూ వారిని వేదించడం వంటి చర్యలకు పాలడుతున్నారు. కాదుక దదని ఆడపిల్లలు అడ్డం తిరిగితే యాసిడ్ తో దాడి చేయడం. అదీ కాదంటే కత్తితో పొదవడం లాంటి దుర్మార్గపు చర్యలకు ఒడిగడుతున్నారు. వీరి ప్రవర్తన మారకుంటే ఆడపిల్లల పరిస్థితి అగమ్య గోచరంగా మారుతుంది.

బంధం, బంధుత్వం మటుమాయం, ఈ టచ్ ఫోన్ వాడుకలోకి రావడంతో బంధాలు బంధుత్వాలు మటుమాయమయ్యాయి. అమ్మానాన్న అవ్వాతాత భార్యాభర్త తల్లీబిడ్డ అక్కాతమ్ముడు, అన్నాచెల్లీ, అన్నాతమ్ముడు అక్కాచెల్లెలు మధ్య ప్రేమానురాగాలు దూరమయ్యాయి, తల్లికి బిడ్డా లేదు. బిడ్డకు తల్లీ లేదు. దారి వారిదే. పుట్టినబిడ్డ సైతం ఫోన్ చూపించి బొమ్మల వీడియోలు చూపితే అలాగే ఫోన్ వైపు చూస్తూ ఏడుపు మా నుతుంది. కాస్త ఉగొచ్చిన బిడ్డకు ముద్ద తినిపించాలంటే ఫోన్ చేతికిస్తే చాలు రంగుల బొమ్మలు చూస్తూ మొత్తం తినేస్తుంది. అమ్మ పని సులువైపోతుంది. ఇంట్లో నలుగురుంటే ఒకరు సోఫాపై ఒకరు కుర్చీలో ఒకరు డబుల్ కాట్ మంచముపై, ఒకరు వరండాలో ఫోన్ చేతబట్టి వారికి నచ్చినవి చూసుకుంటూ ఒక రికొకరికి సంబంధం లేకుండా కాలం గడిపేస్తారు. టచ్ ఫోన్ పుణ్యమాయని గ్రామీణ ప్రాంతాలలో అలనాడు సరదాగా ఆట విడుపు కోసం ఆడే కబాడీ గోళీలాట కోతికొమ్మచ్చి దాగు డు మూతలు బిళ్ళంగోడి కుందా రెండు మేకపులి, కుంటి ఆట డికోరీ తదితర ఆటలు పిల్లలకు పూర్తిగా దూరమై పోయాయి. బడినుండి ఇంటికి వచ్చి ఫోన్ లో మునిగిపోయి ఆటలకు దూరమై సరైన వ్యాయాయములేక ఊబకాయం బద్దకస్తులుగా మారి అనా రోగ్యంతో బాధపడుతున్న పిల్లలు ఎందరో. ఫోన్ ఎక్కువగా చూడడం వల్ల కంటిచూపు మందగించడంతో పాటు నరాల బలహీనత తలనొప్పి ఎక్కువగా రావడం జరుగుతుందని.. పిల్లలుగానీ పెద్దలుగానీ ఫోన్ ఎంత తక్కువగా వాడితే అంత మంచిదని వైద్యనిపుణులు సూచిస్తున్నారు.



ఊట్కూరు మండల కేంద్రంలో బీజేపీ పార్టీ నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు భాస్కర్ 59 వసంతాలు పూర్తి చేసుకొని 60 వ వసంతం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా భాస్కర్ ను శాలువాతో సన్మానించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి, మరికెల్ మండల సీనియర్ బీజేపీ నాయకులు ఉమ్మడి జిల్లా స్పోక్స్ పర్సన్ నర్సాన్ గౌడ్ ఇట్టి కార్యక్రమంలో ఊట్కూరు మండల అధ్యక్షులు రమేష్ బి జె వై ఎమ్ జిల్లా అధ్యక్షులు భారత్ అజిత్ రెడ్డి విజయ్ రామ్ యాదవ రెడ్డి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

*-నారాయణపేట, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):*

## నేడు గోపవరంలో ముఫ్త్ బిజిలీపై అవగాహన సదస్సు

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** దేశవ్యాప్తంగా కోటి ఇళ్లకు ఉచిత విద్యుత్తు అందించే ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన స్కీమ్ పై ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని గోపవరం విద్యుత్తు ఉప కేంద్ర అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. నేటి ఉదయం 10.30 గంటలకు గోపవరం పంచాయతీ పరిధిలోని కొర్రపాడు రోడ్డు దంపింగ్ యార్డ్ పక్కన వున్న 33/11 కెవి ఐడిఏ విద్యుత్తు ఉప కేంద్రంలో జరిగే ఈ కార్యక్రమంలో ఐదు వేల జనాభా కలిగి ఉన్నటువంటి పంచాయితీలకు ప్రోత్సాహకంగా ప్రతి ఇల్లు ఈ పథకాన్ని ఉపయోగిస్తే అటువంటి పంచాయితీకి కోటి రూపాయలు నజరానా కేంద్ర ప్రభుత్వము ఇస్తుందని, గోపవరం పంచాయతీని సోలార్ మోడల్ విలేజ్ గా తీర్చిదిద్దడానికి ఎమ్మెల్యే ఎన్నిక చేశారని వివరించారు. అందులో భాగంగా నిర్వహించే అవగాహనా కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు.

## ఒలంపియా స్కూల్ విద్యార్థులకు అవార్డుల పంట



**తూప్రాన్, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని ఒలంపియా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు పిఈటి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణంలో ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కుంగ్ ఫూ కరాటే ఛాంపియన్ షిప్ 2024 పోటీల్లో ఘన విజయం సాధించారు. ముఖ్యంగా ఫస్ట్ గోల్డ్ ప్రైస్ 14, రెండవ గోల్డ్ ప్రైస్ 14, సిల్వర్ 14, బ్రౌన్ 12, అత్యధిక సంఖ్యలో విద్యార్థులు బహుమతులు పొందారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్, జనార్దన్ రెడ్డి, వైస్ చైర్మన్, జైపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ రెడ్డి, కరస్పాండెంట్, సౌరీలమ్మ, పిఈటి మధుసూదన్ రెడ్డిలు పాల్గొన్నారు.

## ఉచితంగా పుష్ప సినిమా టికెట్లు



**ఉప్పల్, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** రంజిత్ అండ్ టీం, సాయి సేవ సమితి జె.సాయిబాబా ఆధ్వర్యంలో ఉప్పల్ శ్రీకృష్ణ థియేటర్ లో బాల్కనీ 350 రూపాయల టికెట్లతో 65 మంది అనాధ పిల్లలకు పుష్ప-2 సినిమా ను ఉచితంగా టికెట్లు అందజేసి సినిమాను చూపించారు. ఉప్పల్ చిరంజీవి యువత అధ్యక్షులు బోరంపేట జయకృష్ణ వారిని ఘనంగా సన్మానించారు. పిల్లలకు వినోదాన్ని అందించిన మీకు, సహకరించిన ఉప్పల్ శ్రీ కృష్ణ థియేటర్ యజమాన్యానికి ఘట్కేసర్ రాజు, ఎల్లంలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్లు అర్జున్ అభిమానులు ఉప్పల్ అల్లు అర్జున్ ఫ్యాన్స్ ప్రెసిడెంట్ మామిళ్ల రాజు బోడుప్పల్ మధు, ఒకాస్ సాయి, రాజశేఖర్ రెడ్డి, నితిన్ తేజ, హరి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస రామానుజన్ టాలెంట్ టెస్ట్ విజయవంతం



**పెబ్బేరు, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని రామశ్వరమ్మ ఎడ్యుకేషనల్? సొసైటీ, సాత్విక మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలో నిర్వహించిన శ్రీనివాస రామానుజన్ టాలెంట్ టెస్ట్ విజవంతంగా ముగిసింది. పట్టణంలోని రావూస్ కళాశాలలో నిర్వహించిన ఈ టెస్ట్లో 98 మంది విద్యార్థులు పాల్గొని టాలెంట్ టెస్ట్ రాశారు. టెస్ట్ లో గెలుపొందిన విద్యార్థులు చాణక్య స్కూల్కు చెందిన అక్షర మొదటి స్థానంలో నిలిచి రూ.3000 నగదు బహుమతి పొందింది. ప్రతిభ హైస్కూల్కు చెందిన కె. ప్రేమ్ సాయి ద్వితీయ స్థానంలో నిలిచి రూ.2000, శ్రీ చైతన్య స్కూలుకు చెందిన ఎం.అర్జున్ చంద్ర తృతీయ స్థానంలో నిలిచి రూ.1000 నగదు బహుమతులను పొందారు. పెబ్బేరు మాడల్ స్కూల్కు చెందిన ఒమేజ్ కు ప్రభుత్వ పాఠశాలల విభాగంలో మొదటి స్థానంలో నిలిచి నగదు బహుమతిని పొందాడు. కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లేశ్, రావూస్ కళాశాల ప్రిన్సిపల్స్ కొండ శ్రీనివాసులు, అమరేందర్ రెడ్డి, వినోద్, రామేశ్వరమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మంకాల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## దీపక్ కుమార్ కు అంతర్జాతీయ గ్లోబల్ పీస్ అవార్డు



**అంబర్ పేట్, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అమెరికన్ యూనివర్సిటీ గ్లోబల్ పీస్ తరపున నేతకాని మహార్ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి, సామాజికవేత్త బోర్లకుంట దీపక్ కుమార్ అంతర్జాతీయ గ్లోబల్ పీస్ అవార్డును అందుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో జరిగిన అంతర్జాతీయ మానవ హక్కుల సదస్సులో అసిస్టెంట్ మినిస్టర్ ఆఫ్ ఫారం ఎఫైర్స్ (యూఎస్ఏ), ఐక్యరాజ్య సమితి మెంబర్, గవర్నర్ ఆఫ్ ఆక్స్ ఫర్డ్ , హయ్యర్ ఆకాడమీ ఆఫ్ యునైటెడ్ కింగ్ డమ్ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్ మధు కృష్ణన్ ముఖ్యఅతిథిగా పాల్గొని దీపక్ కుమార్ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా దీపక్ కుమార్ మాట్లాడుతూ తాను కరోనా తర్వాతభారత ఆర్థిక వ్యవస్థ, తీవ్రవాద యుద్ధం, మానవ సంబంధాలపై అధ్యయనం చేసి ఐక్యరాజ్య సమితికి నివేదికను సమర్పించాలని, భారతదేశంలో ఉన్న బడుగు బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ చేసిన సేవలను గుర్తించి గ్లోబల్ పీస్ అవార్డును ప్రధానం తెలిపారు. తనకు ఈ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. భారతదేశం నుండి తనను గుర్తించి అవార్డును అందజేసిన అమెరికన్ యూనివర్సిటీ కమిటీకి, అంతర్జాతీయ గవర్నర్లకు, ఓయూ ప్రొఫెసర్లు, బహుజన విద్యార్థి పరిషత్, ఓయూ జెఏసి, టీఎస్ జేఏసీ, న్యాయ విద్యార్థులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## మాస్టర్ మైండ్స్ కళాశాలలో కామర్స్ ఫెస్ట్ - 2024



**బాలాపూర్, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** న్యూ మాస్టర్ మైండ్స్ జూనియర్ కళాశాల బడంగ్ పేట్ బ్రాంచ్ ఘనంగా నిర్వహించిన కామర్స్ ఫెస్ట్ 2024 లో కళాశాల విద్యార్థులు తమ విజ్ఞాన ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు దేశంలో జరిగిన వివిధ ముఖ్యమైన ఆర్థిక మోసాలను కళ్ళకు కట్టినట్లుగా వివరించారు. ముఖ్యంగా 1992లో జరిగిన హర్షద్ మెహతా స్టాక్ మార్కెట్ మోసం, 2001లో జరిగిన కేతన్ పారేఖ్ స్టాక్ మార్కెట్ కృత్రిమ పెరుగుదల, 2009లో జరిగిన సత్యం కంప్యూటర్స్ కుంభకోణం, బ్యాంకింగ్ రంగంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ 2018లో జరిగిన మోసం లాంటి సంఘటనలను ఈ విధంగా దేశ ఆర్థిక వ్యవస్థను పతనం చేశాయో కళ్ళకు కట్టినట్లుగా చూపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్ఫూర్తి గ్రూప్ ఇన్స్టిట్యూషన్ సీఈఓ హెూలీధర్ రెడ్డి వాణిజ్యంలో పారదర్శకత, నైతిక పద్ధతులు, బలమైన నియంత్రణ, ఫ్రేమ్ వర్క్ ల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. కళాశాల సెక్రటరీ డా పాండు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ఉన్న ఏ ఐ ప్రాముఖ్యత, ఏ ఐ తో ఖచ్చితమైన సమాచార నిర్ణయాలు తీసుకోవడంలో వీలుకల్పిస్తున్నాయని అన్నారు. అమెజాన్ లాంటి ఈ కామర్స్ దిగ్గజాలు షాపింగ్ అనుభవాలను పంచుకోడం, ఉత్పత్తులను సిఫారసు చేయడంలో ఏ ఐ ని ఉపయోగిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో అన్ని రంగాలకు ఏఐ శాసిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ డా.జగన్మోహన్ రావు, డైరక్టర్లు యన్ నాగేంద్ర, లగడపాటి, ప్రిన్సిపల్స్ శ్రీనివాస్ రెడ్డి, నవనీత, కామర్స్ హెచ్ఓడీ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భగవద్గీతను పఠించాలి





**ప్రొద్దుటూరు, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** ప్రతి ఒక్కరూ భగవద్గీతను పఠించాలని శ్రీమద్ భక్తివికాస్ స్వామి మహారాజ్ సూచించారు. ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ ప్రపంచ వ్యాప్తంగా చేస్తున్న పర్యటనలో భాగంగా ఆదివారం స్థానిక కొర్రపాడు రోడ్డులోని ఇస్కాన్ మందిరానికి స్వామిజీ విచ్చేశారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి ప్రవచిస్తూ భగవద్గీతను చదవడంవల్ల మంచి చెడు విచక్షణా జ్ఞానం తెలుస్తుందన్నారు. తాను లండన్ లో పుట్టి 20 ఏళ్ల వయసులో హరేరామ హరేకృష్ణ మహా మంత్రంతో సంపూర్ణంగా కృష్ణచైతన్యాన్ని స్వీకరించడం జరిగిందని వివరించారు. గత 50 ఏళ్లలో ప్రపంచ వ్యాప్తంగా పర్యటించి అందరికి ఆధ్యాత్మిక ప్రవచనాలు చేస్తున్నానన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా కులం, మతం, పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా ప్రజలందరు అంతులేని శారీరక, మానసిక సమస్యలతో సతమతమౌతున్నారని, అటువంటి జీవితాల్లో వెలుగును నింపి వారికి ప్రశాంతమైన మానవ జీవిత పరిపూర్ణత్వాన్ని తెలియచేయాలనే ఉద్దేశంతో ప్రపంచ వ్యాప్తంగా పర్యటిస్తున్నాన్నానని తెలిపారు. భగవద్గీత గొప్పతనాన్ని, ప్రజలందరు చదవ వలసిన ఆవశ్యకతను భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వినియోగం జరిగింది. కాగా సోమవారం ఉదయం 8 గంటలకు ఇస్కాన్ మందిరంలో సాయంత్రం 6 గంటలకు బొల్లవరంలోని ఆంజనేయస్వామి విగ్రహ సమీపంలో భగద్గీత ప్రవచనాలు చేస్తారని ప్రజలు పాల్గొనాలని ఇస్కాన్ ప్రతినిధులు కోరారు. కార్యక్రమంలో దీక్షా గురువు త్రిదండి సన్యాసి భక్తి వికాస స్వామి, శిక్షా గురువు శ్రీమాన్ మదురేసు దాసు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్ కు సన్మానం




**అడ్డగూడూరు, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** నూతన మోత్కూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమితులైన అడ్డగూడూరు మండల పరిధిలోని కోటమర్తి గ్రామానికి చెందిన చిత్తలూరు సోమన్న గౌడ్ ను కోటమర్తి గ్రామ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ చిప్పలపల్లి బాలు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సోమన్న మాట్లాడుతూ ఈ అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే మందుల సామేల్ కి, మండల కాంగ్రెస్ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటమర్తి గ్రామ కాంగ్రెస్ నాయకులు గూడ శ్రీను, శిల లింగయ్య, ఎల్ల కొమురయ్య, ఆకుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన




**ఉప్పల్, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం పద్మజ విశ్వాస్ స్థాపించిన తరంగిణి మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ వారి శిష్య బృందం చే కూచిపూడి నృత్యం, గాత్ర కచేరి, కీబోర్డ్,వయోలిన్ పై ప్రదర్శనలు ఇచ్చి సందర్శకులను అలరించారు. నృత్య భూషణ్ డాక్టర్.అంజు బాబు శ్రీనివాస్, సినీ యాక్టర్, చంద్రశేఖర్ టీవీ ఆర్టిస్ట్ పాల్గొని కళాకారులను అభినందించారు.

## ఆక్రమ వేసిన బోరును సీజ్ చేసిన అధికారులు




**అంబర్ పేట్, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** అంబర్ పేట ముక్రం హొటల్ వద్ద రోడ్డుపై ఆక్రమంగా వేసిన బోరును రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. ఆదివారం సెలవు దినాన్ని ఆసరాగా చేసుకుని ముక్రం హొటల్ ముందు ఉదయం రోడ్డుపై భారీ సైజ్ బోరును వేస్తున్నారు. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు అనుమతి లేకుండా ఆక్రమంగా వేసిన బోరుపై అంబర్ పేట తాసిల్దార్ వీరాబాయికి ఫిర్యాదు చేశారు. తాసిల్దార్ ఫిర్యాదు మేరకు ఆర్ఐ బిక్షపతి సిబ్బంది అక్కడికి వెళ్లి బోరును సీజ్ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ అనుమతి లేకుండా బోర్లను వేస్తే వాల్టా చట్టం కింద చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**జగిత్యాల, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** జగిత్యాల రూరల్ మండలం కల్లేడ గ్రామంలో 20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, మహిళ సంఘం సభ్యులు నిదులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేయగ నిధుల మంజూరుకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సందీప్ రావు, మాజీ సర్పంచ్ మహేశ్వర రావు, మాజీ ఎంపీటీసీ పరశురాం గౌడ్,ఎంపీఓ రవి బాబు,ఏ ఈ రాజా మల్లయ్య,సీనియర్ నాయకులు రాజన్న,మహేశ్వర రావు,రామచంద్రం, అంకతి గంగాధర్, బాల ముకుందం,నక్కల రవీందర్ రెడ్డి,నారాయణ రెడ్డి, దమ్మ సురేందర్ రెడ్డి,శ్రీనివాస్,రమేష్,అంజి,మల్లేష్, గాదె శ్రీనివాస్, సురేష్, నాయకులు,ప్రజలు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖపై సీఎం ప్రత్యేక దృష్టి




**విశాఖపట్నం, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** పోలీసు శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీస్ శాఖలో అభివృద్ధి మొదలుపెట్టామన్నారు. ఆదివారం విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఆరిలోవ పోలీస్ స్టేషన్ కు ఫర్నిచర్ సమకూర్చిన దివీస్ లేబరేటరీ కి ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ శంకబ్రత భాగ్చి పాల్గొన్నారు.

# గుండెపోటుతో ఎంపీడీఓ మృతి



**జగిత్యాల, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** జగిత్యాల జిల్లా బుగ్గారం ఎంపీడీఓ గా విధులు నిర్వర్తిస్తున్న మాడిశెట్టి శ్రీనివాస్ శనివారం రాత్రి కరీంనగర్ లోని ఆయన నివాసంలో గుండె పోటుతో మృతి చెందారు. ఫిబ్రవరిలో జరిగిన బదిలీల్లో ఆయన బుగ్గారం ఎంపిడిఓ గా బదిలీ అయ్యారు. విధి నిర్వహణలో నిన్న సాయంత్రం వరకు జగిత్యాలలో తోటి అధికారులతో,తన సిబ్బందితో గడిపిన ఆయన మృతి చెందడంతో ఉద్యోగులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# ప్లాస్టిక్ రహిత తిరుపతిగా మారుద్దాం

### శ్రీనివాస నందా సరస్వతి స్వామీజి



**తిరుపతి, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** తిరుపతి తిరుమల పవిత్ర పుణ్యక్షేత్రంలో ప్లాస్టిక్ రహిత తిరుపతిగా చేద్దామని శ్రీ శ్రీనివాసా నంధ స్వామీజీ ఆనందాశ్రమం శ్రీకాకుళం మఠాధిపతి పూజ్య శ్రీనివాసనందా సరస్వతి స్వామీజీ వారు ప్లాస్టిక్ రహిత తిరుపతి కార్యక్రమం లో భక్త బృందం సమేతంగా పాల్గొని దివ్యారామంలో ప్లాస్టిక్ వ్యర్థాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ తిరుమల తిరుపతి కొండలు చాలా పవిత్రమైనవి ఈ కొండలు దేవతా స్వరూపమని, ఋషులు ఇక్కడ జంతు,వృక్షాల, పక్షుల,జీవ జాలంగా ఉందని ప్లాస్టిక్ అనే రాక్షసి ఆది భూ వరాహ క్షేత్రంలో ఉందని అతి పవిత్రమైన క్షేత్రం తిరుపతి భక్తులు ప్లాస్టిక్ రహిత సమాజంగా జీవించాలని చెప్పారు. ప్లాస్టిక్ రహిత తిరుపతి కోసం పనిచేస్తున్న ప్రతి ఒక్క కార్యకర్త కి ఆశిశులు అందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ సోము రవి, కంచె అనిల్,కోలా ముని దామోదర్, కమ్యూనిటీ సర్వీస్ సేవా సమితి సాయి,గీతా గోమతి,శివాజీ, హనుమంతు,తిరుపతి టిడిపి బిసి నాయకులు జగన్నాథం,తేజ శ్రీ, రోహిత్,కొండారామారావు,పాకాల కృష్ణమూర్తి,గోవింద సేవా మందలి అధ్యక్షులు చంద్రమౌళి,కృష్ణాజి తదితరులు పాల్గొన్నారు.

# ప్రోటీన్ ఫుడ్ దుప్పట్ల పంపిణీ



**బాలాపూర్, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** శ్రీ సాయి శాంతి సహాయ సేవా సమితి, స్త్రీ హస్తిన మహిళా మండలి ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి గ్రస్తులు, రోడ్డు మీద పడుకునే నిస్సహాయకులకు ప్రోటీన్ ఫుడ్, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు డా.ఎర్రం పూర్ణ శాంతి గుప్తా మాట్లాడుతూ చలికాలంలో నిరుపేదలకు వెచ్చని దుస్తులను ప్రతి సంవత్సరం అందిస్తున్నామని అన్నారు. చలికి తీవ్రమైన అనారోగ్యాల బారిన పడే ప్రమాదముందని అన్నారు. నిరుపేదలకు సేవలు చేయడం కంటే మరో సంతోషం ఏమి ఉండదని అన్నారు.

# మాజీ సర్పంచ్ సస్పెన్షన్ ను ఉపసంహరించుకోవాలి

### తక్షణమే కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోవాలి

### చిన్న పడిశాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు



**అడ్డగూడూర్, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండల పరిధిలోని చిన్న పడిశాల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ యేసురత్నం సస్పెండ్ ను ఉపసంహరించుకొని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆదివారం చిన్న పడిశాల గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మాజీ సర్పంచ్ యేసురత్నం కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని ఆరోపిస్తూ గత కొద్ది రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తీగల గోవర్ధన్ సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించాడు. సీనియర్ నాయకుల్ని ఏ కారణం లేకుండా పార్టీ నుంచి సస్పెండ్ చేయడానికి బలమైన కారణం ఏంటో తెలపాలన్నారు. లేనియెడల తమ తప్పు తెలుసుకొని తక్షణమే కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు డిమాండ్ చేశారు. 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పార్టీ బలోపేతానికి కృషి చేసిన వ్యక్తిని సస్పెండ్ చేయడం ఏంటని ప్రశ్నించారు. ఈ విషయంపై ఎమ్మెల్యే మందుల సామేలు ఆలోచించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తక్షణమే కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవాలని లేనియెడల 40 కుటుంబాల నుంచి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి రానున్న స్థానిక ఎన్నికల్లో స్వతంత్రంగా పోటీ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిన్న పడిశాల మాజీ ఉపసర్పంచ్ తీగల సికందర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ పూలపల్లి యాదవ రెడ్డి, ముసుకు బిక్షం రెడ్డి, మొర్రి లింగయ్య, సూడుది చిన్నగట్టయ్య, సూడిది పెద్దగట్టయ్య, అల్లే సుధాకర్, సుక్క యాదగిరి, సుక్క ఇస్తారి, మూసుకు మల్లారెడ్డి, సూడిది లింగయ్య, మారోజు బ్రహ్మచారి, కాటి చంద్రయ్య, అల్లే భిక్షమయ్య, అల్లే నారాయణ,తీగల మల్లారెడ్డి, శాఖపురం యాదగిరి, లింగయ్య,పాపయ్య, నరసయ్య, సోమిరెడ్డి, కిష్టయ్య, అనిల్ బుక్షమయ్య యాదగిరి రాంనర్సయ్య రామచంద్రయ్య సుందరయ్య ఇస్తారి కిష్టయ్య మహేష్ హరీష్ అవిలయ్య రాజారాం ఉపేందర్ రెడ్డి చంద్రారెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే



**తూప్రాన్, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** తూప్రాన్ పురపాలక సంఘ పరిదిలోని వివిధ వార్డులలో 13వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీకి ప్రజా పాలనలో దరఖాస్తు పెట్టుకున్న వారి వివరాలు సేకరించి అర్హులైన లబ్ధిదారుల ఇంటింటి సర్వేను ప్రభుత్వం నిర్వహిస్తున్న సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతితో పాటు మున్సిపల్ వైస్ ఛైర్మన్ అధికారులు చేస్తున్న తీరు పరిశీలించి వారికి సూచనలు ఇచ్చి ఎక్కడ అవకతవకలు జరగకుండా పారదర్శకంగా జరగాలని సర్వేను నిర్వహించాలని అధికారులు ప్రజల నుండి పూర్తి వివరాలను సంయమనంతో అడిగి తెలుసుకోవాలని సూచించారు.

# వాలీబాల్ కోర్టును ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే తూముకుంట



**తూప్రాన్, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** క్రీడా విభాగంలో యువత మనుగడ సాధించే దిశగా అడుగులు వేయాలన్న ఉద్దేశంతో మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని ఏబీఎన్ కాలనీలో నూతన వాలీబాల్ కోర్టును మాజీ శాసనసభ్యులు నర్సారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిళ్ల జ్యోతి చొరవతో ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు వాలీబాల్ కోర్టులోకి ప్రవేశించి క్రీడాకారులతో కాసేపు ఆడి అలరించారు. వారితో పాటు కాంగ్రెస్ నాయకులు మామిళ్ళ కృష్ణ, వైస్ చైర్మన్ ఆడి అలరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యువత అన్ని రంగాలలో ముందుండాలని క్రీడల్లో యువతి యువకులు మక్కువ చూపాలన్న ఉద్దేశంతో ఈ వాలీబాల్ కోర్టును ప్రారంభించామని క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, ఆరోగ్యం పటిష్టంగా ఉండడానికి దోహద పడుతుందని వారు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్, కౌన్సిలర్ పల్లెర్ల రవీంద్ర గుప్తా, జమాల్పూర్ నర్సోజి, కాంగ్రెస్ నాయకులు నాగరాజు గౌడ్, చిట్టిమిల్ల అనిల్, బొల్లు నాగులు, వెంకటేష్, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# నగరంలో డీజిల్ పెట్రోల్ వాహనాలను నిషేధించాలి

### డీజిల్ ఆటోలు నిషేధించాలన్న సీఎం ఆదేశాలు హర్షణీయం



**హైదరాబాద్, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** హైదరాబాద్ నగరాన్ని కాలుష్య రహితంగా మార్చేందుకు డీజిల్ ఆటోలను నగరం నుంచి బయటకు పంపేలా చర్యలు తీసుకోమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశిస్తూ పర్యావరణ పరిరక్షణ పట్ల అంకితభావం ప్రదర్శించడం అభినందనీయమని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ పేర్కొంది. ఇటీవల సీఎం రేవంత్ డీజిల్ ఆటోలపై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్సీహెచ్ రంగయ్య ఆదివారం కౌన్సిల్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. మూసినది ప్రక్షాళన, హైడ్రా చట్టం తదితరాలతో సీఎం రేవంత్ పర్యావరణ వాదిగా నిరూపించుకుంటు న్నారని, పర్యావరణ పరిరక్షణకు డీజిల్ ఆటోలు మాత్రమే కాకుండా నగరంలో అన్ని రకాల పెట్రోల్, డీజిల్ వాహనాలను నిషేధించాలని ఆయన కోరారు. కళ్ళ ముందు ఢిల్లీ నగరం దారుణ ఘటనలు చూసైనా ఈ నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేవలం డీజిల్ ఆటోలపైనే చర్యలు తీసుకోవాలని ఆదేశించడం, ప్రతిసారీ పేదవారిపైనే చర్యలా అన్న విమర్శలు సామాన్యుల నుంచి వస్తున్నాయని రంగయ్య పేర్కొన్నారు. తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నగరాలు, పట్టణాల్లో డీజిల్, పెట్రోల్ వాహన నిషేధానికి ఒక ప్రత్యేక పాలసీ రూపొందించాలని కోరారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

### పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి




**పెబ్బేరు, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు కచ్చితంగా పాటించాలని పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి సూచించారు. ఆదివారం ఆయన కలం నిఘా విలేఖరితో మాట్లాడారు. వివిధ పనులు అవసరాల కోసం బయటికి వెళ్లిన ప్రజలు సురక్షితమైన ప్రయాణం చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ లేకపోవడం వల్ల విలువైన ప్రాణాలు కోల్పోతున్నారు. వారి కుటుంబాలు అనాథలుగా మిగులుతున్నారని ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెంట్ వినియోగించాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడుపుతే పట్టుబడినప్పుడు సంబంధించిన తల్లిదండ్రుల పైన కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా నెంబర్ ప్లేట్ లేకుండా కనిపించే వాహనాలను, ప్రధానంగా ట్రాక్టర్లు అధికంగా కనిపిస్తున్నాయి. పట్టుబడినప్పుడు సీజ్ చేస్తామని హెచ్చరించారు.మద్యం మత్తులో డ్రైవింగ్, రాంగ్ రూట్లో డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్,హెల్మెట్ లేకుండా వంటి నిర్లక్ష్యపు డ్రైవింగ్ చేయ్యోద్దని, జాగ్రత్తగా డ్రైవ్ చేయాలి అని,మీ కుటుంబాన్ని సురక్షితంగా ఉంచుకోవాలని తెలిపారు. ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్ పై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు. గంజాయి రవాణా, తాగే వారు పేరు తమకు చెప్పినట్లయితే, మత్తు పదార్థాల పై సమాచారం అందిస్తే వారి పేరు గోప్యంగా ఉంచుతామని, నెంబర్ 87126 70624 కు సమాచారం అందించాలన్నారు. యువత మత్తు పదార్థాలు దూరంగా ఉండి, భవిష్యత్తు మార్గాన్ని ఎంచుకోవాలని ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.

# కీసరలో అంబేద్కర్ కు 150వ జ్ఞాన మాల




**కీసర, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** వారం వారం జ్ఞానమాల కార్యక్రమాన్ని కీసర మండలం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం 150వ వారం జ్ఞానమల కార్యక్రమాన్ని అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కీసరలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వారం వారంలో భాగంగా 150వ వారం జ్ఞానమాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథిగా మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 150వ జ్ఞానమాన కార్యక్రమానికి నేను రావడం సంతోషం వ్యక్తం చేస్తూ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు అందరం కలిసి తీసుకువెళ్దామని తెలిపారు. ఆయన రాసిన భారత రాజ్యాంగం వలనే నేడు రాజకీయ రంగంలో కొనసాగుతున్నామని అలాగే అంబేద్కర్ ని ప్రపంచంలోనే మహోన్నతమైన వ్యక్తిగా పేర్కొంటున్నారని తెలిపారు. అంబేద్కర్ రాసిన ఆర్టికల్ ప్రకారం దేశంలో సంస్కరణలు జరుగుతున్నాయని రాబోయే కాలంలో ప్రతి యువత ముందు వచ్చే రోజు ఉందని అంబెద్కర్ ప్రపంచంలోనే గొప్ప శక్తిమంతుడు అని పొగిడారు. మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత ముదిరాజ్, బత్తుల వేణు గోపాల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొల కృష్ణ యాదవ్ చీర్యల గ్రామ మాజీ సర్పంచ్ తుంగ ధర్మేందర్ ఉద్దమర్రి మాజీ సర్పంచ్ బాల్ నర్సింహ జలాల్ పురం మాజీ సర్పంచ్ కురాకుల ఎల్లయ్య, మూఢుచింతల పల్లి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శశిధర్, ఎంసి పల్లి యువజన ఉపాధ్యక్షుడు భాను చందర్, నాయకులు యూసుఫ్, చిర్యాల్ మాజీ వార్డు సభ్యులు హన్మంత్ రెడ్డి, మంకీ రాజు, మండల మాజీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వనందాస్ లక్ష్మి నారాయణ గౌడ్, కీసర శ్రీ బంగారు మైసమ్మ దేవాలయ చైర్మన్ తుడుం యాదగిరి కీసర, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చీర వినోద్ కురుమ కీసర మండల అంబేత్కర్ సంఘం, కోశాధికారి కానుకుంట శ్యాం కుమార్, కార్యదర్శులు మొరుగు నవీన్, కట్ట శంకరయ్య, కంచెమీది సంతోష్, బత్తుల ఆంజనేయులు మేడ్చల్ నియోజకవర్గ జర్నలిస్టుల యూనియన్ ప్రధాన కార్యదర్శి కర్రె గణేష్, ఉపాధ్యక్షులు గంగి ఆంజనేయులు, బిఆర్ఎస్ కీసర మండల పార్టీ సోషల్ మీడియా ప్రెసిడెంట్ గోరంటి ప్రవీణ్ రామారం రమేష్, దాగులపురం ఆంజనేయులు తుడుం బాలకృష్ణ, నరసింహ మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్టలో బిఎంఎస్ జెండా ఆవిష్కరణ



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్టలో హైడ్రాబాద్ ఇంటిగ్రేటెడ్ ఎంఎస్ డబ్లు లిమిటెడ్ లో జెండాను ఆవిష్కరించారు. సిఐటియు వాళ్లు కార్మికులను ఎంత అన్యాయం చేశారో ప్రెసిడెంట్ రాము కార్మికులకు వివరించారు. వేతన ఒప్పందం చేయకుండా కాలయాపన చేస్తూ యాజమాన్యంతో కలసి కార్మికులను అన్యాయం చేస్తూ తిరిగి బిఎంఎస్ యూనియన్ నాయకులను కార్యకర్తలను బాధ్నం చెస్తూ కాలం గడుపుతున్న సిఐటియుని తరిమి కొట్టాలని బిఎంఎస్ పిలుపు ఇవ్వటం జరిగింది. రాబోవుకాలంలో ఎలెక్షన్ లు వస్తాయి కాబట్టి భారీ సంఖ్యలో బిఎం ఎస్ మెంబర్ షిప్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ టి.రాము, బిఎంఎస్ సీనియర్ నాయకులు టీ.జయేందర్, యూనియన్ జనరల్ సెక్రెటరీ ఎ.మహిపాల్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్, ఇంద్రాల మహేష్, వైస్ ప్రెసిడెంట్ పి.అంజయ్య, బిఎంఎస్ కమిటీ మెంబర్స్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అజింపేట బిజెపి అధ్యక్షులుగా ఈశ్వరయ్య గౌడ్



**అడ్డగూడూరు, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** బీజేపీ అడ్డగూడూర్ మండల ఎన్నికల ఇంచార్జి మేడబోయిన యాదగిరి, అసెంబ్లీ కొకన్వీనర్ కూరాకుల వెంకటేశ్వర్లు మండలపార్టీ అధ్యక్షులు ననుబోతు సైదులు సమక్షంలో అజింపేట బూత్ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీకి అధ్యక్షులుగా నిమ్మల ఈశ్వరయ్య, కార్యదర్శిగా కన్నెబోయిన లింగస్వామి, బిఎల్ఎ లింగాల మల్లేష్,లాభార్ధి ప్రముఖ్ కన్నెబోయిన రఘు,సోషల్ మీడియా ప్రముఖ్ కన్నెబోయిన నరేష్, ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లింగాల నర్సింహా, మండల సభ్యత్వ ప్రముఖ్ దేశబోయిన నాగరాజు, పోగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన నాయకులు మాట్లాడుతూ జిల్లా నాయకులకు మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.

# అంబర్ పేటలో సీఎం కప్ క్రీడలపై ఎమ్మార్వో సమీక్ష

### విద్యార్థులు, యువకులు క్రీడా పోటీల్లో పాల్గొనాలని వీరాబాయి విజ్ఞప్తి



**అంబర్ పేట, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అంబర్ పేట మండలం పరిధిలో ఈనెల 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు మండల స్థాయి సీఎం కప్ – 2024 క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ వీరబాయి తెలిపారు. అంబర్ పేట మున్సిపల్ గ్రౌండ్ లో రెండు రోజులపాటు క్రీడాకారులకు కబడ్డీ, కోకో,ఫుట్ బాల్, వాలీబాల్,యోగ తదితర విభాగాల్లో పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అలాగే సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్స్‌లో అథ్లెటిక్స్ ఈవెంట్లు జరుగుతాయన్నారు. ఆసక్తి కలిగిన కళాశాల, పాఠశాల విద్యార్థులు, స్థానిక యువకులు సీఎం కప్ మండల స్థాయి పోటీలలో పాల్గొని విజయవంతం చేయాలని తహసిల్దార్ విజ్ఞప్తి చేశారు.

# ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి భూమి పూజ



**జగిత్యాల, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** బీర్పూర్ మండల కేంద్రంలో కోటి 43 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో కె డి సి సి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రాంచందర్ రావు, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డా.శ్రీనివాస్, డి.ఈ మిలీంద్, ఎమ్మార్వో, డా.శివ కుమార్, ఆశా వర్కర్లు,ఏఎన్ఎం లు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## యాదవ ఉద్యోగుల సంఘం..

### జిల్లా అధ్యక్షులుగా డా.మహేష్ యాదవ్



**భువనగిరి, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర యాదవ విద్యావంతుల వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా యాదవ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా వలిగొండ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన డాక్టర్ మహేష్ యాదవ్ ను ఆ సంఘ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ ఆదివారం నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన డాక్టర్ మహేష్ యాదవ్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతలు ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ యాదవ్ కి, సంఘ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజులలో యాదవ ఉద్యోగులలో ఐక్యమత్యం తీసుకువచ్చి వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి,అందరికీ నిత్యం అందుబాటులో ఉంటూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ విద్యావంతుల వేదిక అధ్యక్షులు ఆనంద్ యాదవ్, గౌరవ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, ముఖ్య అతిథి డాక్టర్ శివప్రసాద్,రాష్ట్ర కార్యదర్శి మంటిపల్లి సతీష్ యాదవ్, జిల్లా సలహాదారులు యాదయ్య, జిల్లా కార్యదర్శిలు, ఉపాధ్యక్షులు వివిధ మండల అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం స్వాధీనం



**నారాయణపేట, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా మక్తల్ ఆదివారం తెల్లవారు జామున మక్తల్ పోలీస్ వారికి నమ్మదగిన సమాచారం రాగా అట్టి సమాచారం నిజమే నీ భావించి మక్తల్ పట్టణంలోని నారాయణపేట క్రాస్ రోడ్ దగ్గరికి వెళ్ళగా అక్కడ బొలెరో వాహనంలో 42 మూతులు కట్టిన ప్లాస్టిక్ సంచిలో 21 క్వింటాళ్ల బియ్యంను స్వాధీనం చేసుకున్నారు. మక్తల్ పోలీస్ వారు పట్టుకొని డిటి గురు రాజారావుకి సమాచారం అందించగా వారు పౌరసరఫరాల అధికారులు వచ్చి బొలెరో వాహనంలో తరలిస్తున్న బియ్యం పిడిఎస్ రైస్ కృష్ణ, మాగనూరు, మక్తల్, ఊట్కూర్, మరికల్ పరిసర ప్రాంత గ్రామలలో తక్కువ ధరకు కొని కర్ణాటక రాష్ట్రానికి తరలించి అధిక ధరలకు అమ్ముతున్నాడు కావున కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మక్తల్ ఎస్ఐ పి.భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

## 30 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం



**ఉప్పల్, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధి రామంతాపూర్ బాగాయత్ లోని బాలకృష్ణ నగర్ లో ఒల్డ్ మలక్ పేట వహీద్ నగర్ లో నివాసం ఉండే మహమ్మద్ షోహెబ్ (35) అనే వ్యక్తి అక్రమంగా పిడిఎస్ రైస్ డంపింగ్ చేసిన స్థావరాలపై ఉప్పల్ పోలీసులు దాడి చేసి 30 క్వింటాల రేషన్ బియ్యం ను సీజ్ చేశారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## యువత స్వయం ఉపాధిని ఎంచుకోవాలి



**కోదాడ, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** యువత వ్యాపారంలో ముందుకు సాగాలని సీనియర్ వైద్యులు జాస్తి సుబ్బారావు,జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ లు అన్నారు. ఆదివారం పట్టణంలోని హుజూర్ నగర్ రోడ్డు లో ప్రొప్రైటర్ చలిగంటి రంగారావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎస్ ఆర్ కార్ వాషింగ్ హెూమ్ కన్సల్టెన్సీ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత వ్యాపారంలో కూడా తమ సత్తాను చాటాలి అని అన్నారు. కష్టపడితే సాధించలేనిది ఏమీలేదని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, శ్రీరామ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం నయ వంచన

- పాఠశాలల్లో సౌకర్యాలు ఉంటే గేట్లకు తాళాలు ఎందుకు
- మాజీ జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత

**జగిత్యాల, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** బి ఆర్ ఎస్ పార్టీ గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల నుండి సేకరించిన సమస్యల గూర్చి జగిత్యాల జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలల్లో సౌకర్యాలు అన్నీ ఉంటే గేట్లకు తాళాలు వేసే పరిస్థితి ఎందుకు వస్తుందని మాజీ జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత ప్రశ్నించారు.ఆదివారం తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గురుకుల బాట కార్యక్రమంలో విద్యార్థుల భవిష్యత్తును చూస్తుంటే అంధకారమే కనబడుతుందన్నారు. గురుకుల పాఠశాలల్లో మౌళిక వసతులైన పరిశుభ్రత కొరవడిందని,




నాణ్యత లేని ఆహారం అందిస్తున్నారని దాంతో విద్యార్థులు ఆస్పత్రుల పాలవుతున్నారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని పాఠశాలకు వెళ్తే గేట్లకు తాళాలు వేసి మమ్ములను లోనికి రానీయలేదన్నారు. ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలన కాదని,రాక్షస పాలన అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో రైతులకు, విద్యార్థులకు రక్షణ లేదన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే బీఆర్ఎస్ నాయకులను అరెస్టులు చేస్తున్నారన్నారు. పోలీసులు కాంగ్రెస్ నాయకులకు రక్షణగా నిలుస్తున్నారన్నారు.రాష్ట్రంలో ఏం అభివృద్ధి జరిగిందని విజయోత్సవాలు జరుపుకుంటున్నారన్నారు. గురుకుల పాఠశాలల్లో 50 మంది విద్యార్థులు చనిపోయారన్నారు. సిరిసిల్లలో నేతన్నల ఆత్మహత్యలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు.గత ఎన్నికల హాయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి అమలు కాలేదన్నారు. గత ఎన్నికల హాయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి అమలు కాలేదన్నారు. ఉచిత బస్సులు వద్దంటే మానేస్తామని ఓ మంత్రి మాట్లాడటం సరికాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది రాక్షస పాలనగా కనిపిస్తుందన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్లో ఉన్న అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ను సందర్శించి దానిలో ఉన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళడంతో విద్యార్థులను అక్కడి నుంచి సౌకర్యాలు ఉన్న మల్యాల ప్రాంతానికి తరలించారన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్.వి.నాయకులు జక్కుల వెంకటేష్, మంతెన మధు రాజేష్,వెంకటేష్,శ్యామ్, నాగేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం కప్

### దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ

**మధిర, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** ప్రతిభ ఉన్న వెలుగులోకి రాని అనేక మంది క్రీడాకారులు ఉన్నారని,అలాంటి వారిని క్రీడల్లో ప్రోత్సహించేందుకు సీఎం కప్ నిర్వహిస్తున్నట్లు దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ తెలిపారు.సీఎం కప్ 2024 కార్యక్రమంలో భాగంగా ఆదివారం మధిర మండల పరిధి దెందుకూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల మైదానంలో సీఎం కప్ క్రీడలను సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ గ్రామ స్పెషల్ ఆఫీసర్ వై.ప్రభాకర్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం వెంకటకృష్ణ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో అనేక మంది క్రీడాకారులు ఎన్నో క్రీడల్లో రాణించేందుకు ఉత్సాహంతో ఉన్నారని తెలిపారు. అయితే అలాంటి వారిలో ప్రతిభ ఉన్నప్పటికీ దానిని వెలికి తీసి అవకాశం రావడం లేదని పేర్కొన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పట్టణంలోని క్రీడాకారులతో సమానంగా గ్రామీణ క్రీడాకారులు కూడా అన్ని రంగాల క్రీడల్లో రాణిస్తూ తమ ప్రతిభను కనబరుస్తున్నారని తెలియజేశారు. అయితే అలాంటి వారికి సరైన గుర్తింపు లేక అవకాశాలు రాక వెలుగులోకి రాలేకపోతున్నారని



అన్నారు. అలా ప్రతిభ ఉండి వెలుగులోకి రాని వారిని గుర్తించి క్రీడల్లో ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా సీఎం కప్ 2024 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ అవకాశాలను ప్రతిభ ఉన్న క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దెందుకూరు గ్రామ కార్యదర్శి బండి నాగేంద్రబాబు, పాఠశాల పిటి చిన్ని, మాజీ విద్యా కమిటీ చైర్మన్ దోర్నాల కృష్ణ,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ లో ప్రజా పాలన విజయోత్సవాలు





**మల్లాపూర్, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** కాప్రా సర్కిల్ మల్లాపూర్ లో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు ఘనంగా జరిగాయి. మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ప్రజా పాలన, ప్రజా విజయోత్సవాలకు ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏడాది కాలంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను గురించి ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ధనపాల్ రెడ్డి, సీత రామ్ రెడ్డి, మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కాప్రా సాయి గౌడ్, నెమలి అనిల్ కుమార్, ఉమేష్ గౌడ్ బాలరాజ్ గౌడ్ శ్రీకాంత్ రెడ్డి, జమీలా బేగం, సోనీ దంతూరి రాజు, ఎస్ వి కిట్టు, సుదర్శన్ బెల్లం గట్టయ్య, ఉపేందర్ రెడ్డి, జోష్, శ్రీకాంత్ రెడ్డి, కరుణాకర్ రాజేష్, మనోహర్, ఫాసిద్దిన్, జానీ బాయ్ సతీష్, నందులాల్, బాలరాజ్, ఫిరోజ్, శైలజ, ఇంతియాజ్ బేగం, సోనీ లావణ్య, సునీత, సాయి, వినోద్, మధు, ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ వంశి, మైధిల్, వినీష్ యాదవ్, ప్రణీత్,సంపత్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## నోటి క్యాన్సర్ తో అప్రమత్తం

### దంత వైద్య నిపుణులు డాక్టర్ డి.మాధవిలత

**తాండూరు, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** నోటి క్యాన్సర్ దంతాలు, బుగ్గలు, చిగుళ్ళు, నాలుక, నాలుక కింది భాగం, నోట్లో, నోటి పైన భాగాన నోటి క్యాన్సర్ సంక్రమించడానికి అవకాశం ఉంటుందని దంత వైద్య నిపుణులు డాక్టర్ డి. మాధవిలత వెల్లడించారు. నోటి క్యాన్సర్ తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూరు పట్టణ కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దరిమీది రవిశంకర్ ఆధ్వర్యంలో తనతోపాటు, దంత వైద్య నిపుణులు దంత సమస్యలతో ఆసుపత్రికి సందర్శించిన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని వెల్లడించారు. నోటి క్యాన్సర్ రావడానికి కారణాలు తెలిపారు. పొగాకు నమలడం, మద్యపానం సేవించడం, ధూమపానం చేయడం, గుట్కా, తమలపాకు నమలడం, సున్నం నమలడం, రోగ నిరోధక శక్తి మెరుగుపడే వ్యవస్థ బలహీనంగా ఉన్నవారిలో, నోటి పరిశుభ్రత చేయని వారికి నోటి క్యాన్సర్ సంక్రమించడానికి ఆస్కారం ఉందని తెలిపారు. లక్షణాలు పేర్కొన్నారు. నోట్లో తెలుపు, లేదా ఎరుపు పగుళ్ళు, మసాలా ఆహారం, కారం తో కూడిన ఆహారం తినడంలో ఇబ్బందులు, నోరు తెరవడంలో ఇబ్బంది, నాలుకకు ఇబ్బందులు, ధ్వనిలో మార్పు, అధిక లాలాజలం రావడం, తిన్న ఆహారం నమలడంలో, మింగడంలో కష్టతరం కావడం, తదితర లక్షణాలు కనిపిస్తాయని స్పష్టంగా వివరించారు. వ్యాధి నివారణలో భాగంగా పైన సూచించిన లక్షణాలు కనిపించిన వెంటనే ప్రాథమిక దశలోనే దంత వైద్య నిపుణులను సంప్రదించాలని కోరారు. దంత



వైద్య నిపుణులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, క్యాన్సర్ వ్యాధి లక్షణాలు కనిపిస్తే, క్యాన్సర్ ఆసుపత్రికి తరలించడం జరుగుతుందని తెలిపారు. అక్కడ సంబంధిత వైద్యనిపుణులు, ల్యాబ్ ద్వారా క్యాన్సర్ పరీక్షలు చేయడం, అవసరాన్ని బట్టి రేడియో థెరపీ ద్వారా సర్జరీ చేయడం,, కీమోథెరఫీ, తగిన ఔషధాలు అందించడం జరుగుతుందని వివరించారు. నోటి క్యాన్సర్ వ్యాధి రాకుండా ఉండాలంటే ముందస్తు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించారు. పొగాకు, గుట్కా నమలడం అలవాట్లు ఉన్నవారు పూర్తిగా నిషేధించాలని సూచించారు. నోటీ శుభ్రత విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ధూమపానం, మద్యపానం అలవాటు ఉన్నవారు నిషేధించడం శ్రేయస్కరమని హితవు పలికారు. పోషక విలువలు కలిగిన ఆహారమే భుజించడం ఉత్తమం అన్నారు. అధిక కారాలు ఉన్న ఆహారం,అధిక మసాలాలు కలిగిన ఆహారం తీసుకోకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో డెంటల్ హైజనిస్ట్ కే.అనంత రాములు ఉన్నారు.

## నాగమయ్య ఆలయంలో ఘనంగా పడిపూజ



**వరంగల్, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని అండర్ రైల్వే గేట్ ప్రాంతంలో గల నాగమయ్య దేవాలయంలో ఆదివారం నాగమయ్య కుటీర గురు స్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ పడిపూజ కార్యక్రమంలో దాదాపు రెండు వేల మంది స్వాములు భక్తులు పాల్గొని అయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని తిలకించి భక్తిశ్రద్ధలతో భజనలు చేసి పడిపూజ కార్యక్రమాన్ని జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి బిజెపి జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి 41 వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణ చందర్ కార్పొరేటర్ అందే నవీన్ హాజరయ్యారు. కార్యక్రమంలో కొల్లూరు యోగానంద్ గురు స్వామి అయ్యప్ప పాటలతో నాగమయ్య ప్రాంత అయ్యప్ప నామ స్మరణతో మారు మోగింది. ఈ కార్యక్రమంలో నాగమయ్య ఆలయ పూజారి కోటయ్య శర్మ రాము శర్మ కుటీర స్వాములు భక్తులు హాజరై అయ్యప్ప తీర్థ ప్రసాదాలు అన్న వితరణ స్వీకరించారు.

## బ్యాంకు ఉద్యోగుల ఆధ్వర్యంలో అన్నదానం

**తిరుపతి, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** తిరుపతి బ్యాంకు ఉద్యోగుల సమన్వయకమిటి ఆధ్వర్యంలో స్థానిక కపిలతీర్థం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిబిఇసిసి,ప్రధాన కార్యదర్శి కాధన్వంత్ కుమార్ అధ్యక్షులు పి,విజయభాస్కర్ ప్రసంగిస్తూ కార్తీక మాసం సంధర్భంగా భక్తులకు, పేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. బ్యాంకు ఉద్యోగులు సామాజిక సేవలో చురుకైన పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. గత ఏడు సంవత్సరాల నుంచి అనందాన కార్యడమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని




సామాజిక కార్యక్రమాలను చేపట్టనున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వరంగ బ్యాంకులు ప్రజలందరికి వివిధ ప్రయోజనాలను అందిస్తున్నాయని, ప్రజలందరు బ్యాంకు ఖాతాలను పొంది బ్యాంకులు అందిస్తున్న నేవలను సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు భాస్కర్, జనార్ధన్, సుమలత, రేష్మ, నిర్మల, వెంకట లక్ష్మి, మహేష్, కేశవరెడ్డి, యజ్ఞేష్ బాబు, నట్రాజ, పవన్, లక్ష్మీపతి, శంకర్రావు, నందగోపాల్ ఇతర బ్యాంకు ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

## కోదాడలో పదేళ్లు ఉత్తమ్.. ఐదేళ్లు పద్మావతి చేసింది శూన్యం

### మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** గత ఏడాది కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం శిలాఫలకాలకే పరిమితమైన తప్ప ఎక్కడ తట్టెడు మట్టి పోసి పనులు చేసింది లేదని కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఎద్దేవా చేశారు. ఆదివారం కోదాడ పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాల్లో మంత్రి ఉత్తం రై... రై... మంటూ మంత్రులతో తిరగడం తప్ప అభివృద్ధి కోసం చేసింది ఏమీ లేదని విమర్శించారు. కోదాడ నియోజకవర్గానికి 10 ఏళ్లు ఉత్తం, ఐదేళ్లపాటు ఆయన సతీమణి పద్మావతి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. వాళ్ళ హయాంలో కోదాడ మురికి కోపంగా మారిందన్నారు. కోదాడలో సెంట్రల్ లైటింగ్ సిస్టం, రోడ్డు వైడింగ్ పనులు తన హయాంలోనే జరిగాయన్నారు. రైతులు వరి పంట వేసేటప్పుడు సన్నాళ్లకే బోనస్ అని వ్యవసాయ శాఖ అధికారులతో ఎందుకు వెల్లడించలేదని ప్రశ్నించారు. వరి ధాన్యానికి బోనస్ పేరు మీద ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. ఆయకట్టు కింద పండిన ధాన్యాన్ని ఈ ప్రాంతంలో మిల్లర్లు ఉండబట్టి కొనుగోలు చేశారే తప్ప ప్రభుత్వం ఘనత ఏదీ లేదన్నారు. ఫోటోల కోసం ఫోజుల కోసం పేపర్లలో వార్తల కోసం ఐకెపి కేంద్రాలు తొలుత ప్రారంభించారని తాము తిరిగిన తర్వాతే ప్రభుత్వం దిగివచ్చి కొనుగోలు చేసిందన్నారు. కౌలు రైతులను ప్రభుత్వం మోసం చేసిందని దుయబెట్టారు. యాదాద్రి



ధర్మల్ పవర్ స్టేషన్ తెచ్చింది ఎవరని తాము మొదలుపెడితే దాన్ని ప్రారంభించుకుంటూ ముఖ్యమంత్రి మంత్రులు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. రాష్ట్రాన్ని పరిపాలించే సమర్థత లేక మంది కన్నా పిల్లలు మా పిల్లలు అనే చెప్పే దౌర్భాగ్య స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. గ్రామాల్లో అపరిశుభ్రత పెరిగిపోయింది అన్నారు. గతంలో సర్పంచులు చేసిన పనులకు బిల్లులు చెల్లించడం లేదని సర్పంచులు అడిగితే అక్రమంగా అరెస్టులు చేయిస్తున్నారని విమర్శించారు. విహారయాత్రల పేరుతో హెలికాప్టర్లలో తిరుగుతూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని వేటగా విమర్శించారు. అధికార దాహంతో అందిన కాడికి దోచుకుంటూ ప్రజలను అద్భుత కల్పనాలతో మోసాలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని టిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నానన్నారు. ఈ సమావేశంలో టౌన్ పార్టీ అధ్యక్షులు నయీం, మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, టిఆర్ఎస్ నాయకులు భట్టు శివాజీ నాయక్, అనంతుల ఆంజనేయులు, శెట్టి సురేష్ నాయుడు, నాగిరెడ్డి, పిట్టల భాగ్యమా, సుందర్ బాబు, రాంబాబు గౌడ్, రాజేష్, అప్పారావు, పూర్ణచంద్రరావు, మొత్తం రమేష్, ఏడుకొండలు, యూత్ అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల పై కేసు నమోదు



**మధిర, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** మధిర మండల కేంద్రంలో ఇల్లూరు గ్రామ పరిధి సుబాబుల తోటలో కొంతమంది పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారం మేరకు మధిర టౌన్ ఎస్ఐ సంధ్య తన సిబ్బందితో కలిసి రైడింగ్ నిర్వహించి పేకాట ఆడుతున్న,5 మందిని పట్టుకోగా మరికొందరు పారిపోయారు.ఈ మేరకు మీడియాకి ఎస్ఐ సంధ్య వివరాలను వెల్లడించారు. ఆదివారం మండల పరిధి ఇల్లూరు గ్రామ సుబాబుల తోటలో పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో రైడింగ్ చేయగా 5 మంది పట్టబడ్డారని పట్టుబడిన వారి వద్దనుండి 6,330 నగదును,10 మొబైల్ ఫోన్లు,ఐదు మోటార్ సైకిళ్ళు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సంధ్య తెలిపారు.పేకాట ఆడుతూ పోలీసులకి పట్టుబడిన వారి వివరాలు కర్ర సాంబశివరావు, అద్దంకి పూర్ణయ్య,కోట కిరణ్, పసందుల బ్రహ్మం,పత్తిపాక స్వామి,పిల్లి రాము,పారిపోయిన వారి వివరాలు వినుకొండ కృష్ణ,మైకెల్,నాని మహదేవపురం, మధు,జొన్నలగడ్డ సాయిబు మల్లరం గ్రామం.వీరందరిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

## ఏడు గంగమ్మల జాతరకు భారీ భద్రత



**శ్రీకాళహస్తి, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పట్టణంలో ఈనెల 10 11వ తేదీల్లో నిర్వహించనున్న ఏడు గంగమ్మల జాతర నిర్వహణ పై అర్బన్ పోలీస్ స్టేషన్లో డిఎస్పి ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు డీఎస్పీ మీడియాతో మాట్లాడుతూ ఏడు గంగమ్మల జాతరకు ఓల్డ్ సిబ్బంది దాదాపు 60 మంది పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని గంగమ్మ జాతరలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా, భక్తులు గంగమ్మలను దర్శించుకోవచ్చు అని మీడియాతో వెల్లడించారు. కార్యక్రమంలో అర్బన్ సీఐ డి గోపి, రూరల్ సీఐ రవి నాయక్, బుచ్చినాయుడు కండ్రిక సిఐ తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా పార్క్ ధర్నాను జయప్రదం చేయాలి



**చౌటుప్పల్, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** గొర్రెలు, మేకల పెంపకం దారుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 12న చేపట్టిన చలో ఇందిరా పార్క్ ధర్నాను విజయవంతం చేసేందుకు గొల్ల కురుమలు అధిక సంఖ్యలో తరలిరావాలని గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సింహ్మా కోరారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో గొర్రెల మేకల పెంపకదారుల ముఖ్య సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సింహ్మా మాట్లాడుతు అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే గొల్ల కురుమలకు 2 లక్షల నగదు బదిలీ ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తమ మానిఫెస్టోలో హామీ ఇచ్చింది అన్నారు. అధికారం వచ్చి సంవత్సరం గడుస్తున్న ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చకుండా నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. 3 సంవత్సరాల క్రితం 80 వేలమంది లబ్ధిదారులు ఒక్కొక్కరి వద్ద రూ. 43.750 చొప్పున డీడీలు తీసుకున్నారని, గొర్రెలు ఇవ్వకుండా గత ప్రభుత్వం మోసం చేసినట్టే నేటి ప్రభుత్వం కూడా మొండి చేయి చూపుతుందన్నారు. డీడీలు కట్టిన గొల్ల కురుమలు అప్పుల పాలయ్యారని, పశు వైద్యశాలలో ఎలాంటి మందులు కూడా అందుబాటులో లేవని, గ్రామాల్లో కుక్కల బెడద ఉందని, రాత్రి వేళలో గొర్రెల మందలను దొంగిలిస్తున్నారన్నారు. దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం మండల కార్యదర్శి కొండేం శ్రీశైలం, మండల నాయకులు భీమనగోని నాగరాజు, గడగంటి జంగయ్య, ఎర్రగోని మల్లేశం, గంగనబోయిన రికమ్మ, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ధర్మకర్తకు సన్మానం



**వలిగొండ, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆర్రూర్ గ్రామానికి చెందిన శ్రీ మత్సగిరి లక్ష్మీనరసింహ స్వామి ధర్మకర్త బండి రవి కుమార్ ను కొండమడుగు గ్రామానికి చెందిన కనక బోయిన గోపాల్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బండారు నరసింహారెడ్డి మండల ఓబీసీఎల్ చిలకమర్రి కనకాచారి జినుకల మల్లేశం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాలే అమరులకు సరైన నివాళి

- పోటు ప్రసాద్ ఆశయ సాధనకు పునరంకితమవుదాం
- అంబానీ, అదానీలకు దేశ సంపదను కట్టబెట్టే యత్నం
- ప్రసాద్ కు నివాళిగా శత వసంత ముగింపు సభ : కూనంనేని
- పోటు ప్రసాద్ సంస్మరణ సభలో అమర్ జిత్ కౌర్



**ఖమ్మం, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** ప్రజా ఉద్యమాలలో పనిచేస్తూ బహుముఖ పోరాటాలకు నేతృత్వం వహించి అమరులైన వారికి ప్రజా పోరాటాల కొనసాగింపే సరైన నివాళి అని ఏఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి,సిపిఐ జాతీయ కార్యదర్శి అమర్ జిత్ కౌర్ తెలిపారు.విద్యార్థి దశ నుంచి కార్మిక నాయకునిగా,కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శిగా పనిచేసిన పోటు ప్రసాద్ ఆశయ సాధనకు పునరంకితం కావాలని ఆమె పిలుపునిచ్చారు.గత నెల 27న మరణించిన సిపిఐ ఖమ్మంజిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ సంస్కరణ సభ ఖమ్మంలోని పాత మమత మెడికల్ కళాశాలలోని పువ్వాడ ఆడిటోరియంలో జరిగింది.సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో అమర్ జిత్ కౌర్ మాట్లాడుతూ, పోటు ప్రసాద్ కుటుంబం మూడు తరాల నుంచి కమ్యూనిస్టు పార్టీలో పనిచేస్తూ వచ్చారని మూడో తరం వారైనా పోటు ప్రసాద్ విద్యార్థి ఉద్యమంలోనూ, కార్మిక ఉద్యమంలోనూ ఎంతో నిబద్ధతతో పని చేశారని సిపిఐ జిల్లా కార్యదర్శిగా పనిచేస్తూ పార్టీ శ్రేణులను ప్రజా పోరాటాలకు సన్నద్ధం చేసేవారని కౌర్ తెలిపారు.పాలకులు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నారని ఈ దశలో ప్రజా పోరాటాల ఉధృతి అవసరమని ఈ సమయంలో ప్రసాద్ మరణం యావత్ ప్రజా ఉద్యమాలకు తీరని లోటన్నారు. రాజ్యాంగంలో పొందుపర్చిన హక్కుల కోసం పోరాడుతున్న క్రమంలో ప్రసాద్ లాంటి పోరాట యోధుడు మరణించడం దురదృష్టకర పరిణామమన్నారు.విద్యారంగాన్ని కాషాయికరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని కౌర్ పిలుపునిచ్చారు. 44 సంవత్సరాల క్రితం ఖమ్మం వచ్చానని మళ్లీ ఇటువంటి విషాద సమయంలో రావడం అత్యంత బాధాకరంగా ఉందన్నారు. తుదిశ్వాస వరకు నిబద్ధత, నిస్వార్థంతో కమ్యూనిస్టు పార్టీ పురోభివృద్ధికి కృషి చేసిన పోటు ప్రసాద్ కు నివాళిగా సిపిఐ శత వసంతాల జాతీయ స్థాయి ముగింపు సభ ఖమ్మంలో నిర్వహిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష మందితో బహిరంగ సభ నిర్వహిస్తామని ఆయన అన్నారు. పోటు ప్రసాద్ సంస్మరణ సభలో కూనంనేని మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటాల చరిత్ర కలిగిన కుటుంబం నుంచి వచ్చిన పోటు ప్రసాద్ పార్టీ భావజాల వ్యాప్తిలో ముందు వరుసలో నిలిచారన్నారు.ఆదర్శంగా తీర్చిదిద్దడంలో పోటు ప్రసాద్ కృషి ఎనలేనిదన్నారు. త్యాగాన్ని సంపదగా మార్చుకున్న కుటుంబం వారిదని త్యాగాలకు, పోరాటాలకు ప్రతీకగా పోటు కుటుంబం మారిందని ఆ కుటుంబ సభ్యులు ఎక్కడ ఉన్న కమ్యూనిస్టులమని గర్వంగా చెప్పుకుంటారని కూనంనేని తెలిపారు. గంగినేని వెంకటేశ్వరరావు రచించిన ఎర్ర జెండాల పుస్తకంలోనూ, సుందరయ్య రచించిన ఆదర్శ కుటుంబాల పుస్తకంలోనూ పోటు ఎర్రమ్మ కుటుంబానికి సముచిత స్థానం ఇవ్వడం గర్వంగా ఉందని ఈ సందర్భగా సాంబశివరావు తెలిపారు. ప్రసాద్ మరణంతో ఓ విప్లవ గొంతుక మూగబోయిందని ప్రసాద్ స్ఫూర్తితో భవిష్యత్ కార్యాచరణతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, మాజీ శాసన సభ్యులు పల్లా వెంకటరెడ్డి, కొండబాల కోటేశ్వరరావు, గుమ్మడి నర్సయ్య, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు, ఆంధ్రప్రదేశ్ సిపిఐ నాయకులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, వనజ, కాంగ్రెస్ నాయకులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, తుమ్మల యుగంధర్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పర్సా పద్మ,బాగం హేమంతరావు,ఐఏఎల్ నాయకులు పోట్ల మాధవరావు, జర్నలిస్టు సంఘాల నాయకులు కె.రాంనారాయణ, ఎ.ఆదినారాయణ తదితరులు ప్రసంగించగా గిడ్డంగుల కార్పోరేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు,మాజీ ఎంఎల్సి పోట్ల నాగేశ్వరరావు, సిపిఐ నాయకులు ఎస్,సాబీర్ పాషా, మహ్మద్ మౌలానా, బి.అయోధ్య, ప్రసాద్ కుమారుడు రాజా సాత్విక్, సతీమణి పోటు నిర్మల, తల్లి సక్కుబాయి, సోదరి. పోటు కళావతి, పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి,యర్రాబాబు, ఎస్.కె.జానిమియా,ఏపూరి లతాదేవి,కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్,కార్పొరేటర్ బిజి క్లెమెంట్ తదితరులు పాల్గొన్నారు. ప్రజా నాట్యమండలి కళాకారులు ఆలపించిన గేయాలు ఆలోచింప జేశాయి.

## ఎమ్మెల్యేను అభినందించిన కాలనీ సంఘాల నేతలు



**మల్కాజిగిరి, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో వీరాంజనేయ దేవాలయం కేశవ నగర్ కాలని సంక్షేమ సంఘం సభ్యులు, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని కలిసారు. వాజపేయి నగర్ అండర్ గ్రౌండ్ పాసేజ్ నిర్మించాలని, గతంలో చాలా మంది ఎమ్మెల్యేలు కేవలం మాటలకే పరిమితమయ్యారని, మర్రి రాజశేఖర్ రెడ్డి ఎన్నికైన మొదటి రోజు నుండే రైల్వే అండర్ బ్రిడ్జీల నిర్మాణం కోసం నిరంతరం దఆరాటపడుతూ రైల్వే అధికారులను ఒప్పించారని, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వ ఆర్ బి బల్దియా, రెవెన్యూ శాఖల నుండి కావలసిన అన్ని అనుమతులను పొందారని, ఇక నేరేడేమెట్ రైల్వే స్టేషన్ వాజ పయ్ నగర్ ఆర్ యు బి ప్రారంభం త్వరలోనే జరుగుతుందని, నిర్మాణ పనులకు తమ సహకారం ఉంటుందని కేశవ నగర్ కాలనీ సభ్యులు అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో ఆర్ యు బి.పనులు త్వరలోనే ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు తమవంతు భాద్యతగా సహకరించాలని, కొంతమందికి ఆర్ యు బి నిర్మాణం అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని, అలాంటి ప్రభుద్దులకు ప్రజలే బుద్ధి చెప్పాలని కోరారు. రైల్వే అధికారులు బల్దియా అధికారులు రెవెన్యూ విభాగాల అధికారుల సహకరించారని. ప్రజాక్షేత్రంలో మంచి పనులు చేసినోడే నాయకుడని, అభివృద్ధి పనులను చెడగొడితే చరిత్ర హీనులుగా మిగిలిపోతారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ గౌడ్, గంగాధర్ గౌడ్, సర్వేశ్ యాదవ్, ఈశ్వర్ గౌడ్, అంజయ్య ముదిరాజ్, తుపాకుల జనార్దన్, బ్రహ్మా చారి, రాజు యాదవ్, నవీన్ తదితరులున్నారు.

## బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తూ



**ఢిల్లీ, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** విక్రమ్ గౌడ్. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఈసారి నిర్వహించే జనగణనతో పాటే సమగ్ర కులగణన జరపాలంటూ, ఢిల్లీలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు సమాచార ప్రసార శాఖల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ని కోరిన బీసీ విద్యార్థి సంఘము జాతీయ అధ్యక్షులు విక్రమ్ గౌడ్. ఆ మేరకు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, పార్లమెంటులో చట్టం చేయాలని కోరామని తెలియజేశారు. ఈ సందర్భంగా విక్రమ్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ అనాదిగా అణగారిన వర్గాలుగా ఉన్న ఓబిసిల సమగ్ర అభివృద్ధి తోనే దేశాభివృద్ధి ముడిపడి ఉందని, భవిష్యత్తులో భారత్ ను ప్రపంచంలోనే అతిపెద్ద మూడవ ఆర్థిక వ్యవస్థగా కేంద్ర ప్రభుత్వం తీర్చిదిద్దాలంటే, ముందుగా ఈసారి జనగణనతో పాటే సమగ్ర కులగణన జరపాల్సి ఉందన్నారు. ముమ్మందు ఓబీసీలకు వారి జనాభా దామాషా మేరకు విద్య-ఉద్యోగాలతో పాటు చట్టసభలు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయాలన్నా, బడ్జెట్లో తగినన్ని నిధులు కేటాయించుటకు ఓబీసీ సబ్ ప్లాన్ రూపొందించి అమలు చేయాలన్నా, కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పరిచి వివిధ ఆర్థిక పథకాల ద్వారా విధానపర రాయితీలు ప్రకటించాలన్నా, మహిళా రిజర్వేషన్ చట్టంలో బీసీ మహిళకు సబ్ కోటా నిస్తూ సవరణ చేయించాలన్నా, ఓబీసీల సాధికారితకు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నా తప్పనిసరిగా సమగ్ర కులగణన జరపాల్సిందేనన్నారు. అందుకే ఈసారి జనగణలో ప్రత్యేక ఫార్మేట్ తో ఓబీసీ కులం కాలం పెట్టి దేశంలోని అన్ని కులాల జనాభా వివరాలను లెక్కించాలన్నారు. అందుకోసం అఖిలపక్షాలకు ఈ అంశంపై తమ విజ్ఞాపనల నిచ్చే దాంట్లో భాగంగా, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసానికి వినతి పత్రాన్ని ఇచ్చి ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పర్షికరించాలని కేంద్ర మంత్రిని కోరారు.

## కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ



**నాగారం, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** ఘట్కేసర్ నారాయణ ఫంక్షన్ హాల్ లో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్నం మహేందర్ రెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, వజ్రేశ్ యాదవ్, సుధీర్ రెడ్డి లు హాజరై కళ్యాణ లక్ష్మి, శాదీ ముభారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి,మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, ఎమ్మార్వో, కాంగ్రెస్ నాయకులు ముప్పు శ్రీనివాసరెడ్డి, రవీందర్ రెడ్డి నాగారం మున్సిపల్ లోని లబ్ధిదారులకు 25 కళ్యాణి లక్ష్మి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.

## శ్రీకాళహస్తి జనసేన పార్టీలోకి చేరికలు




**శ్రీకాళహస్తి, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి వినుత కోటా సమక్షంలో శ్రీకాళహస్తి పట్టణం 17 వార్డ్ మాజీ కౌన్సిలర్ రామచంద్రయ్య ఆధ్వర్యంలో 15 మంది జనసేన పార్టీ లో చేరారు. పార్టీలో చేరిన వినుత కోటా పట్టణంలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ప్రముఖ లాయర్ రమణ, దావల సుబ్రమణయం రామచంద్ర యాదవ్ సుబ్రమణయం, వెంకటయ్య శ్రీనివాసులు రవి ఇతరులు పట్టణంలోని వివిధ వార్డుల నుంచి జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు తోట. గణేష్, శ్రీకాళహస్తి నియోజకవర్గం ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, పట్టణ ఉపాధ్యక్షులు జ్యోతి రామ్, గరిక. సురేష్, వెంకట కటరమణ యాదవ్, డుమ్ము రాయల్, నాయకులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో పంచాయతీలకు మహర్దశ



**తిరుపతి, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసి, గ్రామపంచాయతీ సర్పంచుల హక్కులను హరింపజేసింది వైసీపీ ప్రభుత్వమేనని తిరుపతి రూరల్ మండలం టిడిపి అధ్యక్షుడు ఏ ఈశ్వర్ రెడ్డి, తిరుపతి మార్కెటింగ్ కమిటీ మాజీ అధ్యక్షుడు గణపతి నాయుడులు అన్నారు. ఆదివారం రఘునాథ రిసార్ట్స్ లోని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి రూరల్ మండలానికి చెందిన వైసీపీకి చెందిన సర్పంచులే చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నానిని మర్యాదపూర్వకంగా కలసి గ్రామ పంచాయతీల అభివృద్ధిక సహకరించాలని కోరిన సంఘటన జీర్ణించుకోలేక మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆ సర్పంచ్లను తన ఇంటికి పిలిపించుకుని డైనింగ్ టేబుల్ రాజకీయాలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కేంద్రాన్ని సంప్రదించి గ్రామ పంచాయతీలకు రావలసిన నిధులను నేరుగా సర్పంచ్ల ఖాతాలకు జమ చేయించారని గుర్తు చేశారు.గ్రామ పంచాయతీలకు వచ్చిన నిధులను ఇతర పథకాలకు మళ్లించి, సర్పంచ్లకు గుర్తింపు ఇవ్వకుండా ఉత్సవ విగ్రహాలుగా చేసింది మీరు కాదా చెవిరెడ్డా అని ప్రశ్నించారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రాష్ట్ర రాజకీయాలలో చక్రం తిప్పుతున్నప్పుడు గ్రామపంచాయతీల నిధులు ఇతర పథకాలకు మళ్లించినప్పుడు ఉద్యమించాలని గుర్తు రాలేదా, అప్పుడు ఎందుకు ఉద్యమాలు చేయలేదనే విషయాన్ని సర్పంచులకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు అతీతంగా.... నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నానిని సర్పంచులు కలిసినప్పుడు సర్పంచులు గుర్తొచ్చారా అందుకే చెవిరెడ్డి సర్పంచులను ఇంటికి పిలిపించి విందు రాజకీయాలు నడపడం సిగ్గుచేటు అన్నారు. సాధారణ ఎన్నికలలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఓడించి ఇంటికే పరిమితం చేసినా, సిగ్గు లేకుండా ఎమ్మెల్యే పులివర్తి నాని చేస్తున్న నియోజకవర్గ అభివృద్ధిని, ప్రజా సమస్యల పరిష్కారాన్ని చూసి ఓర్వలేక చెత్త రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. నాకు పదవి లేనప్పుడు. మీకు సర్పంచ్ పదవులు ఎందుకు మీరు కూడా నాలాగా ఇంట్లో కూర్చొనెలా చేయాలన్నదే చెవిరెడ్డి ఉద్దేశం అని వారు ఆరోపించారు. ఈ విలేకరుల సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు కృష్ణమూర్తి రెడ్డి, పద్మావతి పురం సర్పంచ్ గణపతి నాయుడు, ఉప సర్పంచ్ సునీల్ చౌదరి, అలిమినేని మధునాయుడు తదితరులు పాల్గొన్నారు.



## కోదండ రాముడికి రజిత కిరీటాలు

### సీతాదేవిని తమ సంతానంగా భావించి కూతుళ్ళతో సమానంగా ఆస్తిని ఇచ్చిన జగ్గిరెడ్డి కుటుంబీకులు

**పెదపూడి, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లల మామిడాడ గ్రామంల వేంచేసియున్న ప్రసిద్ధ దేవాలయం కోదండరామచంద్రమూర్తి స్వామి వారికి సబ్బెళ్ళ జగ్గిరెడ్డి తల్లిదండ్రులు సబ్బెళ్ళ సూరారెడ్డి శంకరం రామకుమారి దంపతులు తమ చిరకాల కోరికగా సుమారు రెండు కేజీల వెండితో శ్రీ సీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయ స్వామి వారికి కిరీటాను సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ జగ్గిరెడ్డి మాతామహులు సీతాదేవిని తమ సంతానంగా భావించి తమ కుమార్తెలతో సమానంగా ఆస్తిని పంచి అనేక ఆధ్యాత్మిక దైవ కార్యక్రమాలను జరిపిస్తున్నారని పేర్కొన్నారు. అందులో భాగంగా మూల విరాట్ విగ్రహాలకు రజిత కిరీటములు తయారు చేయించి ఇచ్చారని స్వామి వార్ల దయతో జగ్గిరెడ్డి కుటుంబం నిత్య సంతోషం ఆరోగ్యంతో ఉండాలని ఆశీర్వదించారు.

## కొండాయిలో పెసా గ్రామసభ

# ఏకగ్రీవ తీర్మానం

- వరదలు ముంచెత్తిన కొండాయి గ్రామ ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి
- ఘనంగా పెసా చట్టం రూపకర్త బీడీ శర్మ వర్ధంతి
- పెసా కోఆర్డినేటర్- కొమరం ప్రభాకర్



**ఏటూరునాగారం, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం కొండాయి గ్రామంలో శనివారం ఆదివాసుల ఆత్మ బంధువు పెసా చట్టం రూప కర్త కీ.శే. బిడి.శర్మ వర్ధంతిని గ్రామస్తులు ఘనంగా జరుపి నివాళులర్పించారు.అనంతరం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు గ్రామ పెద్ద బొచ్చు నాగయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా పెసా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ హాజరైనారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ పెసా చట్టం ద్వారా స్థానిక స్వపరిపాలన, స్వయం నిర్ణయ అధికారం, గ్రామ సభలు ఏర్పాటు చేసుకొని హక్కులు, చట్టాలను, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకొనే విధముగా ఉండాలన్నారు. కాగా పెసా చట్టం రూపకర్త బీడీ శర్మ 8వ, వర్ధంతిని పురస్కరించుకొని కొండాయి గ్రామం మరొక చోటుకు తరలించుటకు పెసాగ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గత 27 జులై 2023 సం లో కొండాయి గ్రామాన్ని వరదలు వచ్చి 8 మంది మరణించిన కారణంగా ప్రభుత్వమే సుమారు 300 కుటుంబాలకు ఒక్క కుటుంబానికి ఐదు గుంటల భూమి కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని గ్రామ సభ తీర్మానించింది. అంతేకాకుండా ఫిబ్రవరిలో జరగబోయే మినీ మేడారం జాతర సందర్భంగా కొండాయి నుండి మేడారం వరకు బిటి రోడ్డు నిర్మించాలని, రెవిన్యూ, ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా భూములకు సిఎం.గిరివికాస పథకం వర్తింపజేయాలని, దొడ్ల, కొండాయి గ్రామాల మధ్యలో అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి చేయాలని,పూరేడు పల్లి మత్తడి, కట్ట మరమ్మతులు పూర్తి చేయాలని, తమ గ్రామానికి నిత్యం బస్సు రవాణా సౌకర్యం కల్పించాలని అదేవిధంగా చిన్నబోయినపల్లి వద్ద గోవిందరాజుల కమాన్ ఏర్పాటు చేయాలని పలు డిమాండ్లతో కూడిన అంశాలతో చర్చించుకొని ఏకగ్రీవంగా తీర్మానించుకొన్నారని కో - ఆర్డినేటర్ ప్రభాకర్ తెలియజేసారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ కాక వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు ఆలం గణపతి, దబ్బగట్ల రాజారామ్, ఎఫ్‌బిఓ ఆలం రమేష్, గోవిందరాజు ప్రధాన పూజారి దబ్బకట్ల గోవర్ధన్, పెసా ఉపాధ్యక్ష కార్యదర్శి బొచ్చు ప్రకాష్, దబ్బకట్ల రాజు, విఓ అధ్యక్షురాలు రజిని, మొబిలైజర్ పాయం రాకేష్ కుమార్ తోపాటు పలు కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

## మహా పడిపూజలో కిషన్ రెడ్డి దంపతులు



**అంబర్‌పేట, డిసెంబర్ 8(నిఘా న్యూస్):** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నారాయణ గూడలోని కేశవ మెమోరియల్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రాంగణంలో అయ్యప్ప స్వామి వారి మహాపడి పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి, ఆయన సతీమణి కావ్య కిషన్ రెడ్డి అయ్యప్ప స్వామివారి విగ్రహానికి పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం పల్లకి సేవా కార్యక్రమం జరిగింది. ఆచార్య ఆత్రేయ గురుస్వామి నేతృత్వంలో జరిగిన ఈ పూజ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు. అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలతో కేశవ మెమోరియల్ పరిసరాలు మారుమోగాయి. అనంతరం స్వాములకు, భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప దీక్షతో ఆధ్యాత్మికత, సేవాగుణం మరింత పెరుగుతుందన్నారు. అయ్యప్ప స్వామి వారి కరుణ కటాక్షాలు ప్రజలపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, డీకే.అరుణ, రఘునందన్ రావు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, సూర్యనారాయణ, రాకేష్ రెడ్డి, మాజీ మంత్రి కృష్ణ యాదవ్, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ, కార్పొరేటర్లు కన్నె ఉమా రమేష్ యాదవ్,వై.అమృత, బీజేపీ రాష్ట్ర, నగర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి



**అశ్వారావుపేట, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఘోర రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. అశ్వారావుపేట మండలం నారంవారిగూడెం వద్ద ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ముగ్గురు వ్యక్తులను లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో అక్కడిక్కడే ఇద్దరు మృతిచెందగా, ఒకరు తీవ్రంగా గాయపడ్డారు.గాయపడిన వ్యక్తిని బంధువులు ఏపీ లోని జంగారెడ్డిగూడెం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.మృతులను అశ్వారావుపేట మండలం పాపిడిగూడెం కి చెందిన మైకా. వెంకటేశ్వరరావు(50), ఏపీలోని ఏలూరు జిల్లా అంకంపాలెంకు చెందిన పేరబత్తుల మనోజ్ (27)గా గుర్తించారు.

## దేవలోకం నిర్మిస్తున్న స్థలంలో సెవెన్ స్టార్ హొటల్



### మోక్షం-పుణ్యం దైవ మార్గం

### పతంజలి యోగా బృందంతో శ్రీనివాసా నంద స్వామి

తిరుపతి, డిసెంబర్ 8 (నిఘా న్యూస్): మోక్షం-పుణ్యం సేవ దైవ మార్గం అని పతాంజలి యోగా బృందంతో శ్రీనివాసా నంద స్వామి అన్నారు. ఆదివారం స్థానిక మున్సిపల్ ప్రకాశం పార్క్ లోని పతాంజలి యోగ బృందం యోగా కార్యక్రమంలో శ్రీకాకుళం ఆనంద పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ శ్రీనివాస ఆనంద సరస్వతి స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ యోగా వలన ఆరోగ్యంగా ఉండవచ్చు అలాగే ఓం అన్న ఉచ్చరణతో మోక్షానికి మార్గము లభిస్తుందని అలాగే ఉత్తమమైన మానవ జన్మంలో పాపపుణ్యాలు తెలుసుకుని సేవాభావంతో ధర్మాన్ని ఆచరించిన వారికి పుణ్యము మోక్షము లభిస్తుందని తద్వారా భగవంతుని చేరుతారని తెలిపారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పాదాల చెంత తిరుమలగిరుల వద్ద మునులు ఋషులు తపస్సులు చేసినటువంటి స్థలంలో దేవలోకం నిర్మిస్తున్న స్థలంలో సెవెన్ స్టార్ హొటల్ ను నిర్మించడం అందులో బార్ అండ్ రెస్టారెంట్లు ఉన్న హొటల్ కనుక మద్యం మాంసంతో హొటల్లో నడిపి పవిత్రతను పాడు చేస్తారని అలాంటి హొటల్ నిర్మాణం పనులు ఆపి సెవెన్ స్టార్ హొటల్ ను రద్దు రద్దు చేయాలని తిరుపతిలో ఉన్న ఉన్నతాధికారులను కలిశానని వినతి పత్రాలు అందజేశామని అన్నారు.

ఎంతో పుణ్యం చేసుకున్న వాళ్లు మాత్రమే తిరుపతిలో పుట్టారని కనుక తిరుపతి పవిత్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత ఆంధ్రపై ఉందని దీనిపై తదుపరి చర్యలలో భాగంగా ప్రజలు భక్తులు మఠాధిపతులు పీఠాధిపతులు నిరసనలు తెలియజేసేందుకు సిద్ధమవుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పతాంజలి యోగ గురువు ప్రభాకర్ ,గోవింద సేవా మండలి అధ్యక్షులు చంద్రమౌళి, పతాంజలి బృందం శ్రీవారి సేవా భక్తులు కృష్ణ జి,జగన్నాథం మిత్రబృందం , యోగ సభ్యులు పాల్గొన్నారు.

## బోయినపల్లికి కేటాయించిన 108 వాహనం జాడేది



**బోయినపల్లి, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల ప్రజల ఆరోగ్య దృష్ట్యా అత్యవసర 108 అంబులెన్సు కేటాయించడం జరిగింది. వెహికల్ నెంబర్ టీజీ 08టి 5357 ఇది ఎక్కడ ఉందో తెలియక ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. వాహనాన్ని తెలంగాణ రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి ప్రజా పాలన విజయోత్సవ సంబురాలలో భాగంగా సిఎం రేవంత్ రెడ్డి 213 నూతన 108 వాహనాలు ప్రారంభించారు. అందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రానికి అత్యవసర 108అంబులెన్సు వాహనాన్ని కేటాయించడం జరిగింది. దీనిని అక్రమంగ వేరొక నియోజక వర్గానికి బదిలీ చేయడం జరిగిందని వెంటనే స్థానిక ఎమ్మెల్యే దృష్టి సారించి బోయిన పల్లి వాసులకు అత్యవసర సేవ 108 వాహనం తిరిగి తెప్పించాలని మండల ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

## ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సేవలు

### ఎంపీడీవో నరసింహారెడ్డి



**మద్దూర్, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్నెట్ సేవలను విస్తరించేందుకు టీ-ఫైబర్ రెడీ అయ్యింది. ఇంటింటికీ ఇంటర్నెట్ అందించాలనే లక్ష్యంతో టీఫైబర్ సేవలను నారాయణపేట జిల్లా మద్దూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నరసింహారెడ్డి పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు తక్కువ ధరకే ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి రానున్నాయని అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా విజయో త్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. టీఫైబర్ ద్వారా టీవీ, మొబైల్, కంప్యూటర్ వినియోగించ వచ్చని, ఈ సేవలను మరింత విస్తరిస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కేవలం రూ.300కే ఇంటర్నెట్ కనెక్షన్ అందించనున్నట్లు తెలుస్తోంది. దశల వారీగా ఇంటర్నెట్ సేవలను రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు విస్తరించనున్నారు. టీ ఫైబర్ ఇంటర్నెట్ వైఫై కనెక్షన్ మాదిరిగా పనిచేస్తుందని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్, ప్రజలు పాల్గొన్నారు.

## మెయిన్ రోడ్డు పనుల్లో జాప్యం ఎందుకు..?

- అసంపూర్తి పనులతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వంచర్ల గోపాల్



**మద్దూర్, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** మద్దూర్ పట్టణ కేంద్రంలో సిసి రోడ్డు పనుల కోసం రోడ్డుకి ఇరువైపులా గుంతలు తీసి వదిలేయడంతో వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వంచర్ల గోపాల్ ధ్వజమెత్తారు. గత సెప్టెంబర్ (2024)నెలలో ప్రారంభమైన మెయిన్ రోడ్ పనులు, ఇప్పటివరకు పూర్తి కాకపోవడంతో అధికారులు మత్తులో ఉన్నారని ఆయన మండిపడ్డారు. నిత్యవసర సరుకుల కోసం చుట్టుపక్కల గ్రామ ప్రజలు, వాహనదారులు, మండల కేంద్రానికి వేల సంఖ్యలో వస్తుంటారని తెలిపారు. నిత్యం మండల కేంద్రానికి పదుల సంఖ్యలో ఆర్టీసీ బస్సులు నడుస్తుంటాయని, కానీ అవి ఎదురెదురుగా వచ్చినప్పుడు కనీసం సైడ్ తీసుకునే పరిస్థితి లేదని, సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నా ఇప్పుడు చేస్తాం, అప్పుడు చేస్తాం, అని కాలయాపన చేస్తున్నారని అన్నారు. సీఎం నియోజకవర్గంలో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతుంటే, మెయిన్ రోడ్డు పనుల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మెయిన్ రోడ్ పనులు వెంటనే ప్రారంభించాలని ఆయన కోరారు. లేనిపక్షంలో ప్రజలు, వ్యాపారస్తులతో కలిసి మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని ఆయన అధికారులకు హెచ్చరించారు.

## కొడుకును బావిలో తోసి... ఆత్మహత్య చేసుకున్న తల్లి

### వికారాబాద్‌లో విషాద ఛాయలు



**వికారాబాద్, డిసెంబర్ 8 (నిఘా న్యూస్):** కుటుంబ కలహాల నేపథ్యంలో కన్న కొడుకుని బావిలో తోసేసి అనంతరం తల్లి సైతం బావిలో పడి తల్లి కుమారుడు మరణించిన సంఘటన వికారాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. మృతురాలి కూతురు ప్రజ్వల వివరాల ప్రకారం, వికారాబాద్ జిల్లా పరిధిలోని నవపేట్ మండలంలో మృతురాలు అరుంధ తన భర్తతో కొడుకు, కూతురుతో కలిసి జీవనం కొనసాగిస్తుండేది. కుటుంబ కలహాల నేపథ్యంలో కొడుకు రిత్విక్ కూతురు ప్రజ్వలను తీసుకొని మండల శివారులోని వ్యవసాయ బావిలో దూకి చనిపోయేందుకు సిద్ధమైంది. కుమారుడు కూతురుకి బావిలో పడేయడానికి ప్రయత్నిస్తుండగా కూతురు ప్రజ్వల నన్ను బావిలో పడేయకు అమ్మ అంటూ రోదిస్తూ వేడుకుంది. తల్లి అరుంద ఇంటికి వెళ్ళిపో అని కూతురుకి చెప్పడం తో కూతురు ప్రజ్వల కేకలు వేస్తూ, పరిగెత్తుకుంటూ రోడ్డుపైకి వచ్చేసింది. ఇది గమనించిన స్థానికులు విషయమడిగి తెలుసుకుని బావి దగ్గర వెళ్లి పరిశీలించారు. అరుంధ రిత్విక్ లను బయటకు తీయగా అప్పటికే తల్లి కుమారుడు ఇద్దరూ మరణించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని, తల్లి కుమారుడి మృతికి గల కారణాలను తెలుసుకుంటున్నారు.

# చెప్పింది విని వెళ్లిపోవాలి

- ఎదురు ప్రశ్నించకూడదని హెచ్చరించి పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ పెట్టిన ప్రభుత్వం
- ప్రజాధనం దుర్వినియోగం చేసేందుకే కార్యక్రమం
- వైసిపి అధికార ప్రతినిధి రాచమల్ల శివ ప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, డిసెంబర్8 (నిఘా న్యూస్):** ప్రజాధనం దుర్వినియోగం చేసేందుకే మెగా టీచర్స్, పేరెంట్స్ డే కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం నిర్వహించిందని ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్ల శివప్రసాద్రెడ్డి విమర్శించారు. ఆదివారం స్థానిక దొరసానిపల్లె లోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మెగా టీచర్స్ డే కార్యక్రమం వల్ల విద్యార్థుల తల్లిదండ్రులను ప్రజాప్రతినిధులను పిలిపించి మాట్లాడించారని ఏదైనా సమస్యలు ఉంటే చెప్పాలని చెప్పారని దీనికి తాను వ్యతిరేకం కాదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రులు ఎమ్మెల్యేలు పాల్గొన్న ఈ కార్యక్రమం వల్ల ప్రచారం తప్పితే పిల్లలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. విద్యా విధానానికి తమ ప్రభుత్వ హయాంలో స్వర్ణ యుగమైతే, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో చీకటి రోజులని దుయ్యబట్టారు. శనివారం జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ డే నందు ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు తమ ప్రభుత్వం విద్య కోసం కాని, పాఠశాలల అభివృద్ధి కోసం ఏమి చేయన్నామని ఏ ఒక్కరైనా చెప్పారా అని ప్రశ్నించారు. తల్లిదండ్రులు చెప్పే సమస్యలను గుర్తించాం పరిష్కరించాం పరిష్కరిస్తామని చెప్పిన దాఖలాలు ఎక్కడైనా ఉన్నాయని ప్రశ్నించారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకునేందుకు ఒక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రభుత్వ ధనాన్ని ఖర్చు చేశారని చెప్పారు. అతి కొద్దిమంది పిల్లల తల్లిదండ్రులను పిలిపించుకొని వారికి ముందుగానే ట్రైనింగ్ ఇచ్చి ఇంగ్లీష్ మీడియం తొలగించినది ఆడకూడదు అమ్మఒడి పడలేదని అడగకూడదు ఇలా ముందుగానే అందరికీ చెప్పారన్నారు. గత ప్రభుత్వంలో విద్యా విధానంలో జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన కార్యక్రమాలు ఇప్పుడు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించకూడదని ముందుగానే తల్లిదండ్రులకు హెచ్చరించి పిలిపించారని ఆరోపించారు. మేము చెప్పింది విని వెళ్లిపోవాలని సూచించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ భీముని పల్లె లక్ష్మీదేవి, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, గుర్రం లావణ్య, పిట్టా బాలాజీ, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, నాయకులు భీముని పల్లె నాగరాజు, మార్తల ఓబుళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com